




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 149 | బుధవారం 9 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 149 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 9 WEDNESDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00


# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... మరింత క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు!

**ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సీఎం చంద్రబాబు స్పష్టత : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి పథకం ప్రారంభం**

**ఉచిత ప్రయాణం కేవలం జిల్లా పరిధిలోనేనని కీలక వెల్లడి: శ్రీశైలం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన**

**సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తామని హామీ: సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లని వ్యాఖ్య**



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం కేవలం జిల్లా పరిధికి మాత్రమే వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఏ జిల్లాకు చెందిన మహిళలు ఆ జిల్లాలో మాత్రమే ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు.శ్రీశైలం పర్యటనలో భాగంగా సున్నిపెంటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్‌ను దేశంలో ఎక్కడా లేని విధంగా పెంచామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో వెయ్యి రూపాయలు పెంచితే, తాము ఒకేసారి ఆ మొత్తాన్ని పెంచామని వివరించారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఒక పెద్ద వరమని, రాయలసీమ అభివృద్ధికి తన వద్ద స్పష్టమైన బ్లూ ప్రింట్ ఉందని చంద్రబాబు అన్నారు. గోదావరి నీటిని బనకచర్లకు తరలిస్తే రాయలసీమలో కరువు ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.

# గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు: అనిత



అమరావతి: టీడీపీ మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ప్రసన్న కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ అధినేత జగన్‌కు ఆమె సూచించారు. మహిళలను అగౌరవపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.విజయనగరం జిల్లా బొబ్బిలి పర్యటనలో భాగంగా ఆమె 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మహిళా ఎమ్మెల్యేలను మరింత గౌరవించాల్సింది పోయి, ఇలా అనుచితంగా మాట్లాడటం దుర్మార్గం. దమ్ముంటే ఆ వ్యాఖ్యల వీడియోను తన తల్లికి, భార్యకు, బిడ్డకు చూపించాలి" అని ప్రసన్న కుమార్‌కు అనిత సవాల్ విసిరారు. గతంలో తనపై కూడా ప్రసన్న కుమార్ ఇలాగే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె గుర్తుచేశారు.వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందని, సజ్జల రామకృష్ణారెడ్డి మొదలు అనేక మంది నేతలు మహిళలను కించపరిచేలా మాట్లాడారని ఆమె విమర్శించారు. "సొంత తల్లిని, చెల్లిని గౌరవించని జగన్‌కు రాజకీయ విలువలు ముఖ్యమా? ఈ తరహా వ్యాఖ్యల వల్లే మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలను గాలికొదిలేశారని, ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీస్ శాఖలో మార్పులు తెస్తున్నామని అనిత తెలిపారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గంజాయి కేసుల్లో పట్టుబడిన వారి ఆస్తులను సైతం జప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# భద్రాచలం ఆలయ ఈవోపై దాడి.. స్పృహ కోల్పోయిన రమాదేవి



అమరావతి: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ భూముల్లోని అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన కార్యనిర్వహణాధికారి (ఈవో) రమాదేవిపై కొందరు గ్రామస్థులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఆమె స్పృహ తప్పి పడిపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. వెంటనే స్పందించిన ఆలయ సిబ్బంది ఆమెను భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పురుషోత్తపట్నం గ్రామంలో భద్రాద్రి రామాలయానికి చెందిన సుమారు 889.50 ఎకరాల భూమి ఉంది. ఈ భూములను దేవస్థానానికి అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే, కొందరు వ్యక్తులు కోర్టు ఉత్తర్వులను ఖాతరు చేయకుండా ఆ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు.సమాచారం అందుకున్న ఈవో రమాదేవి, ఇతర ఆలయ సిబ్బందితో కలిసి మంగళవారం ఆ ప్రాంతానికి చేరుకుని నిర్మాణాలను అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే ఆక్రమణదారులకు, ఆలయ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ తోపులాటలోనే ఈవో రమాదేవిపై దాడి జరిగింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆలయ భూముల పరిరక్షణకు వెళ్లిన మహిళా అధికారిపై దాడి జరగడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి...

# ప్రెస్టీజ్ గ్రూప్‌కు మంత్రి నారా లోకేశ ఆహ్వానం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ప్రెస్టీజ్ గ్రూప్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు బెంగళూరులో ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాయాద్ నౌమాన్‌లతో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రస్తుతం పూర్తి అనుకూల వాతావరణం ఉందని ఈ సందర్భంగా ఆయన వారికి వివరించారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని లోకేశ్ వారికి వివరిస్తూ, "సుమారు రూ.65 వేల కోట్ల వ్యయంతో అమరావతి రాజధాని పనులు వేగంగా సాగుతున్నాయి. గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. మరోవైపు రాయలసీమలో రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి" అని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలోనే వివిధ సంస్థలు రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాయని ఆయన గుర్తుచేశారు. ఏపీలో 'ప్లగ్ అండ్ ప్లే' పద్ధతిలో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని లోకేశ్ కోరారు.మంత్రి విజ్ఞప్తిపై ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్ సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలను తప్పకుండా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా, దేశంలోని 13 ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రెస్టీజ్ గ్రూప్ ఇప్పటివరకు 350కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేసింది. రియల్ ఎస్టేట్ రంగంలో క్రిసిల్ డీఏ1ం రేటింగ్ పొందిన ఏకైక భారతీయ సంస్థ ఇదే కావడం గమనార్హం.






# ఏపీకి మూడు కొత్త బోర్డులు.. కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు కీలక వినతులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మూడు ప్రధాన వ్యవసాయ బోర్డులను ఏర్పాటు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో మిర్చి బోర్డు, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డు, చిత్తూరులో మామిడి బోర్డును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వీటితో పాటు, విభజన చట్టంలోని హామీ మేరకు శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యంగా, తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర నష్టాలను అచ్చెన్నాయుడు కేంద్రమంత్రికి వివరించారు. మార్కెట్‌లో ధర కిలోకు రూ. 8కి పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ. 12 నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకోసం 6.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 260 కోట్లు ఖర్చు చేస్తోందని, ఈ భారాన్ని తగ్గించేందుకు కేంద్రం కూడా భాగస్వామ్యం కావాలని అభ్యర్థించారు.అలాగే, వెనుకబడిన జిల్లాలకు మైక్రో ఇరిగేషన్ పథకం కింద రాయితీని పెంచాలని, ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. అచ్చెన్నాయుడు చేసిన వినతులపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# ప్రసన్నను చంపేందుకే 200 మందితో దాడి చేశారు: అనిల్ కుమార్ యాదవ్



నెల్లూరు : రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని హత్య చేసేందుకే ఆయన ఇంటిపై దాడి జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. సుమారు 200 మంది మారణాయుధాలతో దాడికి పాల్పడ్డారని, ఈ ఘటన వెనుక ప్రస్తుత ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నారని ఆయన ఆరోపించారు.ఈ ఘటనపై ప్రసన్నకుమార్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కలిసి జిల్లా ఏఎస్పీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేశారు. "ప్రసన్నను హతమార్చేందుకే 200 మందికి పైగా దుండగులు పెద్ద పెద్ద మారణాయుధాలతో ఇంటిపై దాడి చేశారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఆయన తల్లి షాక్‌కు గురయ్యారు. ఆమెకు ఏమైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహించేవారు?" అని అనిల్ ప్రశ్నించారు. ఈ దాడికి పాల్పడిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ ప్రభాకర్ రెడ్డితో పాటు వారి అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు."నన్ను జైలుకు పంపాలని చూస్తున్నా రు. నేను దేనికైనా సిద్ధంగా ఉన్నాను. క్వార్ట్జ్ విషయంలో నన్ను జైలుకు పంపిస్తే, నా తర్వాత మొదట జైలుకు వెళ్లేది వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డే" అంటూ అనిల్ కుమార్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కూడా మాట్లాడుతూ.. ప్రసన్న కుమార్ రెడ్డిని అంతం చేయాలనే పథకంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. దేవుడి దయవల్లే ఆయన ప్రాణాలతో బయటపడ్డారని, నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. టీడీపీ నేతలు విష సంస్కృతికి తెరలేపారని ఆయన విమర్శించారు.

# సీజనల్ అంటువ్యాధుల పట్ల అధికారులు అపరామత్తంగా ఉండాలి...



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 08 : వర్షాకాలంలో సీజనల్ అంటువ్యాధులు, జ్వరాలు ప్రభలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ చెప్పారు. సీజనల్ వ్యాధుల నివారణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి సిఎస్ మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాకాలంలో అధికంగా జ్వరాల కేసులు నమోదైతే ఆ ప్రాంతాలలో తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఆదేశించారు. దిగువ ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వైరల్ ఫీవర్ వచ్చే ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనుబంధ శాఖలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. డెంగ్యూ చికెన్ గునియా, మలేరియా, వైరల్ ఫీవర్ లు నమోదైతే తక్షణమే స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా, వైరల్ ఫీవర్ లు నమోదైతే పరిసర ప్రాంతాలలో అత్యవసరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. వైరల్ ఫీవర్స్ కేసులు నమోదైతే అత్యవసరంగా సమీప ప్రాంతాలన్నీ పరిశుభ్రం చేయాలన్నారు. వ్యాధులు ప్రభలకుండా నివారించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. సాధారణం కంటే జ్వరాల కేసులు ఏ ప్రాంతంలోనైనా అధికమైతే వెంటనే సమాచారం పంపాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన ఔషధాలను నిల్వ చేసుకోవాలన్నారు. ఔషధాల కొరత లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కాల్వల పూడికతీత పనులు వేగంగా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో ఖాళీ ప్రదేశాలు, గృహాల మధ్య నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. నిర్లిప్తంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. భూమిలో కుళ్ళిపోయే స్వభావం ఉన్న వ్యర్థాలను పచ్చ కుండీలు, ప్లాస్టిక్ తదితరమైన వ్యర్థ పదార్థాలను ఎరుపు చెత్తకుండిలో వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా, సాగర్ కాల్వల నుంచి నీరు విడుదలవుతున్నందున జిల్లాలోని ఆర్డబ్ల్యూఎస్ చెరువులన్నిటిని నింపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికులకు మెరుగైన సేవలందించెందుకే నూతన బస్టాండ్ ఏర్పాటు



రాయల్ జర్నలిజం(అద్దంకి) జూలై 08 : పేదల సేవలో ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం అద్దంకి బస్టాండ్ లో నూతన బస్సుల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అద్దంకి బస్టాండ్ లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రానున్న కాలంలో ప్రయాణికులకు మెరుగైన సేవలందించుటకు నూతన బస్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రజలకు సులువైన ప్రయాణ సౌకర్యార్థం అద్దంకి బస్టాండ్ నుండి తిరుపతికి ఒక ఎక్స్ ప్రెస్ సర్వీస్, శ్రీశైలం కు 2



ఎక్స్ ప్రెస్ సర్వీస్ లు, హైదరాబాద్ కు 2 సూపర్ లగ్జరీ బస్సులను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తేనేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కలసి శాస్త్రక్తంగా పూజలు జరిపి పచ్చజెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, అద్దంకి డిపో నుండి 28 రూట్లలో ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన అన్నారు. డిపో నుండి 71 బస్సులు నడుస్తున్నాయన్నారు. డిపో నుండి హైదరాబాద్,శ్రీశైలం, బ్రహ్మం గారి మఠం మరియు విజయవాడ దుర ప్రాంతాలకు సర్వీసులు నడుపుతున్నామన్నారు. గత సంవత్సర కాలంలో అద్దంకి డిపోకు 12 ఆర్ టి సి బస్సులు, 8 హయ్యర్ బస్సులు మొత్తం 20 కొత్త బస్సులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అద్దంకి డిపో నుండి హైదరాబాదుకు 15,శ్రీశైలం కు 7, బెంగళూరు 1, షాపుకు 1 సర్వీస్ నడుపుతున్నామన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాలుగవ పర్యాయం ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని శాఖలను గాడిలో పెట్టే ప్రయత్నంలో భాగంగా ఆర్టీసీని కూడా ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో జరిగిన తప్పులు దొర్లకుండ గతంలో ఆర్టీసీ పనితనం ఎలా ఉందో ఆ విధంగా తీసుకురావడానికి ఆయన తపన పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సంవత్సర కాలంలో రాష్ట్రంలో 1470 కొత్త బస్సులను రోడ్ల పైకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి పల్లె బస్సు నుండి హైటెక్ బస్సు వరకు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సేవలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడు తుందని ఆయన అన్నారు. ప్రతి డిపోలో ఎక్కువ కిలోమీటర్లు తిరిగిన బస్సులను రద్దు చేస్తూ వాటి స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో 2000 కొత్త బస్సులు అవసరం ఉందన్నారు. వాటిని త్వరలో ఇచ్చుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు, స్కూలు పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కొత్త బస్సులు ఇస్తుందన్నారు. అద్దంకి బస్టాండు ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం గడిచిందని, గడిచిన కాలంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఆయన అన్నారు.



రాబోవు రోజుల్లో బెంగళూరు, హైదరాబాదుకు ప్రజలు ప్రయాణించేందుకు ఏసీ బస్సులు ఇవ్వాలని ఆయన రవాణా శాఖ మంత్రిని కోరారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఆర్టీసీకి, వారికి అనుబంధ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. 2006 సంవత్సరంలో ఆర్టీసీ సంచాలకులుగా పని చేశారని అన్నారు. వారు సంచాలకులగా పనిచేసిన కాలంలో పల్లె వెలుగు అనే సర్వీసులను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం, మంచి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్టాండ్లను ఆధునీకరణ చేయడం జరుగుతుందన్నారు. అద్దంకి నుండి నేరుగా బెంగళూరు, హైదరాబాద్ విశాఖపట్నం లకు రూట్



వేయాలని ఆయన రవాణా శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ఇక్కడ నుండి దూర ప్రాంతాలు వేళు ళ్లటకు చాలా ఇబ్బంది పడుతున్నారని వారి కొరకు సర్వీసులను ఏర్పాటు చేయాలని ఆయన మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా రవాణా శాఖ అధికారి పందామరెడ్డి, చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జైలులో కాకాణికి తోడుగా ఉంటా: ప్రసన్న కుమార్


నెల్లూరు జూలై 8 : టీడీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నానని వైసీపీ నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. 'ప్రశాంతి నాపై కేసులు పెట్టినా, కోర్టుకు వెళ్లినా ఫర్వాలేదు. మహిళా కమిషన్కు ఫిర్యాదు చేసినా అభ్యంతరం లేదు. నన్ను అరెస్ట్ చేసి జైలుకు పంపితే కాకాణి గోవర్ధన్ రెడ్డికి తోడుగా ఉంటా' అని ఆయన వ్యాఖ్యానించారు.

# సిఐటీయూ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన




రాయల్ జర్నలిజం( బాపట్ల ) జూలై 08 : గత 15రోజుల నుండి వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని సిఐటియూ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్రప్రభుత్వం పట్టించుకోనప్పటికీ మంగళవారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు పురపాలక సంఘం కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన తో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల నాయకులు శరత్ మాట్లాడుతూ.... మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రేపు చలో విజయవాడకి కార్యక్రమానికి కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో అత్యవసరాలు మంచినీళ్లు, విద్యుత్తు లాంటి విధులు నిర్వహిస్తున్న కార్మికులు కూడా నిరవధిక సమ్మెలోకి వెళ్లి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు 24,500 ను అమలుచేయాలి. అంతే కాకుండా తక్షణం తల్లికివందనం ఇవ్వటం తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలి, గత సంవత్సరం 17రోజుల సమ్మెఒప్పందాలు అమలుచేయాలన్నారు. బాపట్ల జిల్లా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు యూనియన్ నాయకులు రత్నం, నాని, అశోక్, బాపట్ల పట్టణ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీకృష్ణ, హరిబాబు, సాంబి రెడ్డి, ప్రమీల, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు గజఈతగాళ్ళ సౌజన్యంతో యువకునికి పునర్జన్మ



రాయల్ జర్నలిజం (బాపట్ల) జూలై 08 : విహార యాత్రకు వచ్చు పర్యాటకులు అపరమత్తంగా ఉండాలని మెరైన సి.ఐ లక్ష్మారెడ్డి హెచ్చరించారు. గుంటూరు కు చెందిన చిలక భాస్కర్ (23) మరో ఇరువురు స్నేయితులతో కలిసి మంగళవారం ఉదయం సూర్యలంక సముద్రతీరాన్ని సందర్శించారు. ఆహ్లాదకరమైన వాతావరణానికి ముగ్ధులై భాస్కర్ వంటరిగా సముద్రం లో ఈదుతున్న సమయం లో భారీ తరంగాలు అతన్ని లోతైన సముద్ర0 లోకి కొట్టుకు పోతూ ప్రాణభయం తో కేకలు వేయగా. అతను అరవడం చూసిన వెంటనే, సూర్యలంక కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, ఏఎస్ఐ అద్దంకి చక్రవర్తి, హెడ్ కానిస్టేబుల్ హరికృష్ణ, కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ శ్రీనివాసరావు మరియు బాపట్ల రూరల్ పోలీసులు విక్టర్ జాకబ్ బీచ్ లైఫ్ గాడ్స్ స్లిమ్మర్స్ శివ, దుర్గ, మీరా సాహెబ్ లు ప్రాణాలకు తెగించి అలలకు కొట్టుకుపోతున్న వ్యక్తిని సముద్రపు ఒడ్డుకు చేర్చి అతనికి ప్రాథమిక చికిత్స అందించి, బాపట్ల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి అతని ఆరోగ్యం సురక్షితంగా ఉన్నదని మెరైన్ సిఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

# యువరైతు లక్ష్మీనరసింహను ఆదర్శంగా తీసుకోవాలి

రాయల్ జర్నలిజం(కర్లపాలెం) జూలై 08 : కర్లపాలెం మండలం యాజలి గ్రామంలోని యాజలి రైతుల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీను హార్టికల్చర్ వ్యవసాయ అధికారులుసందర్శించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ వ్యవసాయ అధికారి జె డి ఏ ముని రెడ్డి మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్ అధినేతలు కొనుగోలు దారులు, ఉత్పత్తిదారులతో ఢిల్లీ గుజరాత్, ముంబై హైదరాబాదులో సమావేశం ఏర్పాటు చేసి, ఎగుమతి చేయటం వల్ల నాణ్యమైన సేంద్రియ పద్ధతిలో పండించిన పసుపు మద్దతు ధర కింటా 14000 రూలు గా ఉండగా ఇప్పుడు కింట రేటు 15 వేలకు పెరిగిందని, అదేవిధంగా అనంతపురం కడపలలో పచ్చ అరటి ఎక్స్పోర్ట్ చేయటం వల్ల కిలో 12 రూపాయలు ఉన్న అరటి ఇప్పుడు 25 రూపాయలకు పెరిగిందన్నారు. ఇలా ఎక్స్పోర్ట్ చేసే కంపెనీలు 18 కంపెనీలు పోటీ పడుతున్నాయని, ఎక్స్పోర్ట్ చేయటం వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎఫ్ పి ఓల ద్వారా విదేశాలకు ఎగుమతి పంపించగలిగితే రైతన్నలు ఎక్కువ ఆదాయంతో పాటు పంట దిగుబడి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.




హార్టికల్చర్ వ్యవసాయ రిటైర్ జెడి విద్యాశంకర్ మాట్లాడుతూ యువకుడిగా రైతన్నలకు అవగాహన కల్పించి ఎఫ్ పి ఓ ల ద్వారా లాభసాటిగా ముందుకు తీసుకెళుతున్న ఇక్కుర్తి లక్ష్మీనరసింహ ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా క్లస్టర్ డెవలప్మెంట్ తో చాలా లాభాలు ఉన్నాయని ఆయన అన్నారు మన రాష్ట్రంలో 21 ప్రాజెక్టులు లోగాను మహారాష్ట్ర ముందుండగా రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందని అన్నారు. హార్టికల్చర్ లో కూడా క్లస్టర్ డెవలప్మెంట్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు . విత్తనాలు కొనుగోలు నుండి అమ్మే వరకు రైతన్నలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యలు తీర్చడానికి క్లస్టర్ డెవలప్మెంట్ ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు . క్లస్టర్ ఏర్పాటు చేసుకొని మిర్చి పంటను మనమే విదేశాలకు ఎగుమతి చేసిన విధంగా ముందుకు రావాలని రైతులకు సూచించారు. మిర్చి పంటను క్లస్టర్ విధానాల ద్వారా రామకృష్ణ మిర్చి పంటను కొనుగోలు చేయుటకు ముందుకు వచ్చారన్నారు. ఇక్కుర్తి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ రైతులను సభ్యులుగా చేర్చుకొని తక్కువ ధరలకు వ్యవసాయ పరికరాలు సరఫరా చేయడం ద్వారా, నిపుణుల సాంకేతిక సలహాలు, గిడ్డంగుల సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడం రైతులు పండించిన పంటకు వారే అమ్ముకోవడం ద్వారా లాభాలు ఎలా సంపాదించాలో , ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ లో సభ్యత్వ%శీ% ద్వారా అవగాహన కలోపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డి.హెచ్.ఓ కలిం, హెచ్.ఓ ఉష, అలైక్య, వి.హెచ్.ఎ దుర్గా భవాని, ప్రసాద్ ఉన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# నేటి పోటీ ప్రపంచంలో పత్రికారంగం కత్తిమీద సాములాంటిది:ఆలపాటి సురేష్ కుమార్

## చదవడం, రాయడంతోనే భాషపై పట్టు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 08 : పాత్రికేయ వృత్తిలో ప్రతిఒక్కరూ నిత్య విద్యార్థిగా ఉంటూ ఎప్పటికప్పుడు కొత్త విషయాలు పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సి. రాఘవాచారి మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తెలిపారు . బాపట్లలోని సూర్యలంక బీచ్, సీ కోస్ట్ సన్నీ రిసార్ట్ నందు జేబీ శ్రీధర్ ప్రాంగణం వేదికగా ఓ దినపత్రిక పరిధిలోని విజయవాడ ఎడిషన్ పరిధిలోని 11 జిల్లాల నియోజకవర్గ స్థాయి విలేకరుల శిక్షణ శిబిరం మంగళవారం ప్రారంభమైంది. తొలుత ప్రజానాట్యమండలి కళాకారులు ఆరేటి రామారావు, బి.రామకృష్ణ విప్లవ గీతాలతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్ బాబు సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆలపాటి సురేష్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి.హరినాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలపాటి సురేష్ మాట్లాడుతూ. మన దేశంలో పౌరులకు ఉన్న భావ ప్రకటన స్వేచ్ఛ ఆర్టికల్19(1ఏ) ఉన్నట్లుగానే పత్రికలకు కూడా అలాంటి స్వేచ్ఛ కల్పించారన్నారు. పత్రిక రంగంలో నైతిక విలువలను జోడిస్తూ, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా వార్తా కథనాలు రాయాల్సిన అవసరం ఉందన్నారు. నేటి ఆధునిక కాలంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాపై సోషల్, డిజిటల్ మీడియాల ప్రభావం కనిపిస్తోందన్నారు. ఈ పరిస్థితులను అధిగమించాలంటే ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. మీడియా రంగంలో పనిచేస్తున్న పాత్రికేయులు పౌరుల హక్కులకు భంగం కలగకుండా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తాము పనిచేస్తున్న పత్రికలతో పాటు ఇతర పత్రికలలోని కథనాలను చదవాలని చెప్పారు. జల్లి విల్సన్ మాట్లాడుతూ పత్రికా రంగంలో ఓ పత్రిక ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని 73 వసంతాలు పూర్తి చేసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆ పత్రిక అభ్యున్నతికి కృషి చేస్తున్న విలేకరులకు అభినందనలు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని రాబోయే కాలంలో ప్రతి పత్రిక మంచి కథనాలకు నాంది పలకాలని అభిలాషించారు. ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పత్రిక రంగం కత్తిమీద సాములాంటిదని పత్రికా యాజమాన్యాలకు కట్టుబడి సమాజంలో జరుగుతున్న ప్రజా సమస్యలపై పనిచేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. ప్రధానంగా క్రైమ్, రాజకీయ, మానవీయ కోణంలో రాసే కథనాలకు ప్రజాదరణ



లభిస్తుందన్నారు. స్వయంగా సంఘటన ప్రాంతాలకు వెళ్తే పూర్తి సమాచారంతో వార్తలు రాయడానికి అవకాశం ఉంటుందన్నారు. విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇటు యాజమాన్యం, అటు ప్రజల నుంచి మన్ననలు పొందుతారని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ఓ పత్రికా సంస్థకు చెందిన విలేకరుల శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయం అన్నారు. సీపీఐ పార్టీ తరఫున పాత్రికేయులకు సహాయ సహకారాలు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్రఅందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర బాపట్ల జిల్లా బ్యూరో కాగిత ప్రశాంత్ రాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఎ. సురేష్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### విద్యాసంస్థల సమీపంలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే ..

# ఉపేక్షించం: జిల్లా ఎస్పీ



రాయల్ జర్నలిజం( బాపట్ల ) జూలై 08 : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు మంగళవారం ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోలీస్ అధికారులు తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలోని దుకాణాలు, బడ్డీ కొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.



ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ శ్రీ ఆకే రవికృష్ణ ఐపీఎస్ సూచనల మేరకు బాపట్ల జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది కూడా ఈ తనిఖీలలో పాల్గొన్నారు. తనిఖీల అనంతరం పోలీస్ అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ తనిఖీలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే నిబంధన ఉందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను సంబంధిత పోలీస్ అధికారులు ముమ్మరంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న వారి పై సిఓటిపిఎ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసే సమయంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే మత్తుపదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్నవారు (లేదా) అక్రమంగా వాటిని విక్రయిస్తున్నవారిని ఉపేక్షించేది





లేదని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేస్తే వారిపై ఎన్ డిపిఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేయాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.



# అక్రిడిటేషన్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ



రాయల్ జర్నలిజం( బాపట్ల ) జూలై 08 : జర్నలిస్ట్ ల కుటుంబాల పిల్లలకు కలెక్టర్ జె.వెంకట మురళి అండగా నిలిచారు, అక్రిడిటేషన్ కలిగియున్న జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులను తక్షణమే అమలుజరిగేలా చెర్యలు తీసుకోవలసినదిగా జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తీసుకున్న ఈ నిర్ణయం పై జర్నలిస్ట్ సంఘాలు, పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు.



Sri. J.V. Murali, I.A.S.,
Collector & District Magistarte,
Bapatla.

To
The District Educational Officer,
Bapatla.

R.C. NO. 2442/2025/C1, Dt: 08.07.2025.

Sir,

Sub: Petition Bapatla District- Representation of Andhra Pradesh Union of Working Journalists (APUWJ) - Requested to provide 50% fee concession to Journalist's Children in Private Educational Institutions in Bapatla District- Instructions- Regarding.

Ref: 1. Representation from the APUWJ, Dt: 08.07.2025.
2. Note File from Dept. of I & PR, Bapatla Dt: 08.07.2025

****

I invite kind attention to the references cited.

In the reference cited, Andhra Pradesh Union of Working Journalists (APUWJ), has submitted representation to the District Collector, Bapatla and requested for providing of 50% fee concession to Journalist Children in Private Educational Institutions in Bapatla District.

In this connection, all the correspondents of Private Schools in the District are may be instructed to provide 50% fee concession to the children of Journalists in the District for the academic year 2025-2026 also without fail.

In view of the above, the District Educational Officer, Bapatla and All the Mandal Educational Officers are directed to take necessary action for providing of 50% fee concession to the children of Journalists by the all-Private Schools in their jurisdiction.

Your faithfully,

Collector & District Magistrate,
Bapatla

Copy to
All the Mandal Educational Officers in Bapatla District.
AD I & PR, Bapatla for Information.

# మార్టూరు మండలం కొలలపూడిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

- ప్రభుత్వ విజయాలను ఇంటికీ తీసుకు వెళ్ళిన ఏలూరి - సమస్యలు తెలుసుకుంటూ అభివృద్ధి వివరించిన ఏలూరి
- గత ఐదేళ్ల వైకాపా విధ్వంసక పాలనను ఎండగట్టిన ఏలూరి
- జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ 20 ఏళ్ల వెనుకబడిందన్న ఏలూరి
- ఏడాది పాలనలో సాధించిన విజయాలు - భవిష్యత్తు లక్ష్యాలపై ప్రజలకు స్పష్టత
- గత ప్రభుత్వం రూ.1.30 లక్షల కోట్లు బకాయిలు - కూటమి ప్రభుత్వం తీర్చింది
- ప్రతి రైతుకు అండగా ఉన్నాం - కష్టం రానివ్వం



రాయల్ జర్నలిజం(మార్టూరు) జూలై 08 : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పులు, బకాయిలు తీర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం మార్టూరు మండలం కొలలపూడిలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత గ్రామంలో మహిళలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కి హారతి ఇచ్చి వీర తిలకం దిద్దారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి , సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందించి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు... కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రచ్చబండ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపై అవగాహన కల్పిస్తూ, "గత ప్రభుత్వం విధ్వంసక పాలనతో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కి నెట్టింది" అని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిందన్నారు.గత ప్రభుత్వంలో రూ.1700 కోట్ల బకాయిలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రైతులకు మద్దతుగా పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు విజనరీ పాలనతోనే సంక్షోభం నుంచి సంక్షేమ దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. "ప్రతి రైతుకు అండగా ఉండేలా పాలన కొనసాగుతుందన్నారు. రైతుల కోసం ఎంత ఖర్చైనా వెనుకాడం" అని ఆయన హామీ ఇచ్చారు. పొగాకు రైతుల నుంచి నేరుగా కొనుగోళ్లు చేపడుతున్నట్లు, ప్రభుత్వమే రైతులకు అండగా నిలుస్తుందన్నారు. "ఏడాదిలో ఏమేం చేశాం, భవిష్యత్తులో ఏమి చేస్తామనే విషయాలను ప్రజల ముందుంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం" అని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ పరిపాలన దక్షిత రాష్ట్రానికి కొండంత అండగా నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల సానుభూతి, విశ్వాసంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. రైతన్న అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులంటే అపారమైన గౌరవం ఉందన్నారు. రైతు బిడ్డగా రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా పొగాకు మామిడి కోకో రైతులకు సీఎం చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం బాసటగా నిలిచిందన్నారు. పొగాకు రైతులు కోసం ప్రభుత్వం సాహసోపితమైన నిర్ణయం తీసుకుందన్నారు. రైతు కష్టం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే రూ 273 కోట్లు విడుదల చేశారని గుర్తు చేశారు. ప్రతీ





పొగాకు రైతుకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతులెవరు అధైర్య పడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం



చేశారు. చివరి రైతు పొగాకు కొనుగోలు చేసే వరకు ప్రభుత్వం విశ్రమించకుండా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజీ వెంకటరావు, నాయకులు తాటి నాగార్జున, కందిమల్ల కొండలరావు, సర్పంచ్ సతీష్ ,బొడ్డు ఎలమంద, శివయ్య తెలప్రోలు, కనుమూరి మురళీధర్, సింగారావు గొర్రెపాటి , యార్లగడ్డ అబ్బయ్య, వల్లేపు వీరాంజనేయులు, ఎడవల్లి అశోక్, గోపికృష్ణ యార్లగడ్డ తదితరులు పాల్గొన్నారు

# ఏపీ రైతులకు బంపరాఫర్.. 75శాతం రాయితీ, రూ.28.54 కోట్లతో.. మంచి ఛాన్స్ త్వరపడండి

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. పాడి పశువుల పాల దిగుబడిని పెంచేందుకు రాయితీపై పశుగ్రాస విత్తనాలను అందించనుంది. దాదాపు రూ.28.54 కోట్లతో 3,622 టన్నుల విత్తనాలు పంపిణీ చేయనున్నారు. అంతేకాదు, మామిడి రైతుల కోసం ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా పాడి పశువుల పాల దిగుబడి పెంచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు అందజేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఈ ఏడాది రూ.28.54 కోట్లతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేయనుంది. పశువుల పోషణ చేసేవారికి 75 శాతం రాయితీతో 3,622 టన్నుల విత్తనాలు ఇస్తామని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు తెలిపారు. ఈ మేరకు పశుగ్రాస వారోత్సవాలు సోమవారం నుండి మొదలయ్యాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 72,440 హెక్టార్లలో పశుగ్రాసం సాగు చేయడానికి ఈ 3,622 టన్నుల విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. దీని ద్వారా 18.11 లక్షల టన్నుల పశుగ్రాసం ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నారు. రైతులకు ఏకవార్షిక పశుగ్రాసాలు కూడా అందుబాటులో ఉన్నాయి. వీటిని 2-3 సార్లు కోయవచ్చు.. ఎకరానికి 10-15 కిలోల విత్తనాలు వేయాలి.. 45 రోజులకోసారి కోత కోస్తే ఎకరానికి 16-20 టన్నుల పచ్చిగడ్డి వస్తుంది. బహువార్షిక గడ్డి జాతి విత్తనాల విషయానికి వస్తే.. ఇవి నాటిన 70 రోజులకు మొదటి కోత కోయాలి. అనంతరం ప్రతి 40-45 రోజులకోసారి ఈ గడ్డిని కోత కోయవచ్చు. ఈ మేరకు ప్రతి ఏటా ఎకరానికి 60 టన్నుల పచ్చిగడ్డి వస్తుందని చెబుతున్నారు. అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం నిధులతో 100 శాతం రాయితీపై పశుగ్రాసాల పెంపకానికి అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని పశుపోషకులు ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.ఇదిలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుంచి ఇప్పటి వరకు 3.33లక్షల టన్నుల తోతాపురి మామిడిని కొనుగోలు చేశామన్నారు ఉద్యానశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు. ప్రభుత్వ ఆదేశాలతో రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేయడం మరింత వేగవంతం చేశామన్నారు. 'చిత్తూరు జిల్లాలో 2,41,652 టన్నులు, తిరుపతి జిల్లాలో 72,978, అన్నమయ్య జిల్లాలో 18,397 టన్నులు కొనుగోలు చేశాము. చిత్తూరు జిల్లాలో అధికశాతం ప్రాసెసింగ్ యూనిట్ల వద్ద వేచి ఉండే సమయం 12 నుంచి 24 గంటలు ఉండగా.. మూడు యూనిట్ల వద్ద 48 నుంచి 72 గంటలు పడుతోంది. అన్నమయ్య జిల్లాలో 12 గంటల్లో దిగుమతి అవుతోంది.. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాము. రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడంతోపాటు అన్ని సౌకర్యాలూ కల్పించాము' అన్నారు శ్రీనివాసులు. మరోవైపు మామిడి కొనుగోలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.. పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రైతుల నుంచి మామిడి కొనుగోళ్లకు సంబంధించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మామిడి కొనుగోలు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.

# నల్గొండ చేనేతలకు అరుదైన గౌరవం.. రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పురస్కారాలు



హైదరాబాద్: ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పుట్టపాకకు చెందిన ఇద్దరు చేనేతలకు జాతీయ చేనేత పురస్కారం-2024 లభించింది. దేశవ్యాప్తంగా 19 మంది ఎంపిక కాగా.. తెలంగాణ నుంచి ఇద్దరికి పురస్కారాలు వరించాయి. యువ చేనేత విభాగంలో గూడ పవన్, మార్కెటింగ్ విభాగంలో గజం నర్మద ఎంపిక కాగా.. ఆగస్టు 7న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరు పురస్కారాలు అందుకోనున్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాకకు చెందిన ఇద్దరు చేనేతలకు అరుదైన గౌరవం దక్కింది. భారత ప్రభుత్వం చేనేత, జౌళి మంత్రిత్వశాఖ ప్రకటించిన జాతీయ చేనేత పురస్కారం-2024కు వారు ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా 19 మంది ఎంపికవగా.. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలు దక్కడం విశేషం. పుట్టపాకకు చెందిన గజం నర్మద మార్కెటింగ్ విభాగంలో, గూడ పవన్ యువ చేనేత విభాగంలో ఈ అవార్డులకు ఎంపికయ్యారు. వీరికి ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పురస్కారాలు ప్రదానం చేయనున్నారు.నల్గొండ జిల్లా కనగల్ మండలం శాబ్దుల్లాపూర్‌కు చెందిన గజం నర్మద, పుట్టపాకకు చెందిన నరేందర్‌ను వివాహం చేసుకున్నారు. 2013 నుంచి వీరు నరేంద్ర హ్యాండ్లూమ్స్ పేరుతో హైదరాబాద్‌లోని కొత్తపేటలో చేనేత వస్త్రాల వ్యాపారం నిర్వహిస్తున్నారు. 300 చేనేత మగ్గాలపై వస్త్రాలు నేయిస్తూ.. ప్రతి ఏటా రూ.8 కోట్ల విలువైన చేనేత వస్త్రాలను విక్రయిస్తున్నందుకు ఆమెకు మార్కెటింగ్ విభాగంలో ఈ పురస్కారం లభించింది. పుట్టపాకతో పాటు నల్గొండ జిల్లాలోని 300 చేనేత కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నారు. తన భర్త నరేందర్ సహకారంతో ప్రాచీన చేనేత వృత్తిని కాపాడేందుకు కృషి చేస్తున్నానని నర్మద తెలిపారు. చేనేత రంగంలో మహిళా సాధికారతకు ఆమె ఒక నిదర్శనంగా నిలుస్తున్నారు.యువ చేనేత విభాగంలో ఎంపికైన గూడ పవన్.. తమ కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే ఆధునిక ఆవిష్కరణలతో ఆకట్టుకున్నారు. పూలు, పండ్లు, వేర్లు, వనమూలికలతో తయారుచేసిన సహజసిద్ధ రంగులను ఉపయోగించి, మల్బరీ పట్టుదారానికి అద్ది, జాతీయ భౌగోళిక గుర్తింపు పొందిన 'తేలియా రుమాల్' డిజైన్‌తో ఒక అద్భుతమైన పట్టుచీరను రూపొందించారు. ఆరు నెలలు శ్రమించి ఈ చీరలో ప్రాచీన సంప్రదాయం ప్రతిబింబించే 16 ప్రత్యేక ఆకృతులను పొందుపరిచి, ముడతలు పడని మృదుత్వంతో చీరను తీర్చిదిద్దారు.గత మార్చి 17న ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సమక్షంలోనే పవన్ మగ్గంపై వస్త్రం నేసి తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పవన్ తండ్రి గూడ శ్రీను 2010లో జాతీయ చేనేత పురస్కా రాన్ని సాధించారు. తండ్రి స్ఫూర్తితోనే తాను ఈ అవార్డుకు ఎంపికయ్యానని ఇది తనకెంతో సంతోషాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. చేనేత వృత్తికి కొత్త తరం ప్రాణం పోయడానికి పవన్ కృషి అభినందనీయమని స్థానికులు కొనియాడుతున్నారు. ఈ పురస్కారాలు తెలంగాణ చేనేత రంగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా, రాష్ట్రంలోని ఇతర నేతన్నలకు స్ఫూర్తినిస్తాయని అంటున్నారు.


# హైదరాబాద్‌లో తక్కువ ధరకే కార్లు.. రూ.50 లక్షల కారు.. రూ.15 లక్షలకే..!



హైదరాబాద్: ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలు కఠినం కావడంతో, అక్కడ తక్కువ ధరలకే లభించే పాత వాహనాలు హైదరాబాద్‌ను ముంచెత్తుతున్నాయి. తక్కువ ధరకే లగ్జరీ కార్లు వస్తుండటంతో నగరవాసులు ఎగబడుతున్నారు. అయితే, ఈ పాత వాహనాలు అధిక కాలుష్యాన్ని వెదజల్లుతూ నగర వాయు నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. కాలం చెల్లిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్క్రాపేజ్ పాలసీపై ప్రజలకు అవగాహన కల్పించాలని నిపుణులు సూచిస్తున్నారు.దేశ రాజధాని ఢిల్లీ నుంచి అతి తక్కువ ధరలకు లభించే పాత వాహనాలు ఇప్పుడు హైదరాబాద్ వాసులను ఆకర్షిస్తున్నాయి. 'రూ.50 లక్షల వాహనం రూ.15 లక్షలకే', 'రూ.20 లక్షల కారు రూ.3 లక్షలకే' అంటూ ఢిల్లీ వ్యాపారులు చేస్తున్న ప్రచారం తెలంగాణలో జోరుగా సాగుతోంది. పెద్ద పెద్ద కంపెనీల కార్లు ఇంత తక్కువ ధరకు వస్తుండటంతో.. హైదరాబాద్ ప్రజలు వీటిని కొనుగోలు చేయడానికి ఎగబడుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఢిల్లీలో కాలుష్య నియంత్రణపై పోలీసులు తీసుకుంటున్న కఠిన చర్యలు. ఏ మాత్రం కాలుష్య నిబంధనలు ఉల్లంఘించినా కేసులు నమోదు చేస్తుండటంతో.. ఢిల్లీ వాసులు తమ పాత వాహనాలను అతి తక్కువ ధరలకే వదిలించుకుంటున్నారు. ఇలాంటి వాహనాల్లో సింహభాగం తెలంగాణ రాష్ట్రానికే చేరుతున్నట్లు తెలుస్తోంది.పాత వాహనాలు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయి. కిలోమీటరుకు సగటున 150 నుంచి 350 గ్రాముల కార్బన్ డయాక్సైడ్, 1 నుంచి 10 గ్రాముల కార్బన్ మోనాక్సైడ్, 0.5 నుంచి 8 గ్రాముల నైట్రస్ ఆక్సైడ్, 0.1 నుంచి 0.5 గ్రాముల ధూళి కణాలను గాలిలోకి విడుదల చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఢిల్లీ ప్రభుత్వం వాహన కాలుష్య నియంత్రణపై అనేక కఠినమైన విధానాలను అమలు చేస్తోంది. దీనితో అక్కడి ప్రజలు తమ ఖరీదైన పాత కార్లను తక్కువ ధరలకే వదిలేసుకోవడానికి సిద్ధపడుతున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇతర రాష్ట్రాల వ్యాపారులు, వ్యక్తులు పోటీ పడుతున్నారు. ఢిల్లీలో మొత్తంగా 62 లక్షలకు పైగా కాలపరిమితి ముగిసిన వాహనాలు ఉన్నట్లు సమాచారం.దురదృష్టవశాత్తు.. గ్రేటర్ హైదరాబాద్‌లో కాలం చెల్లిన వాహనాలపై కఠిన చర్యలు లేకపోవడంతో.. ఢిల్లీ నుండి వచ్చిన ఈ వాహనాలతో పాటు, ఇక్కడి పాత వాహనాలు కూడా రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఇది నగర వాయు నాణ్యతను దారుణంగా ప్రభావితం చేస్తోంది. ప్రస్తుతం భాగ్యనగరంలో 80 లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయి. వీటిలో కాలం చెల్లిన వాహనాలు సుమారు 25 లక్షల వరకు ఉంటాయని అంచనా. ఈ 25 లక్షల వాహనాల్లో సుమారు 17 లక్షల బైక్లు, 3 లక్షల 50 వేల కార్లు, లక్ష సరకు రవాణా వాహనాలు, 25 వేలు ఆటోలు, 2500 వరకు బస్సులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్‌సిటీ వంటి ప్రాంతాల్లో ఉండే ఐటీ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తక్కువ ధరలకు లభించే ఈ పాత వాహనాలను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.భారత మోటారు వాహన చట్టం ప్రకారం.. 15 ఏళ్లు దాటిన రవాణా వాహనాలు గ్రీన్ టాక్స్ చెల్లించి మరో 5 ఏళ్ల వరకు పునరుద్ధరించుకోవచ్చు. అలాగే.. 20 ఏళ్లు దాటిన వ్యక్తిగత వాహనాలకు సైతం రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ వెసులుబాటు కారణంగా స్వచ్ఛంద స్క్రాపేజ్ పాలసీకి ప్రజల నుంచి ఆశించిన స్పందన రావడం లేదు. పాత వాహనాన్ని స్క్రాప్ చేసి కొత్త వాహనాన్ని కొనుగోలు చేసే వారికి లైఫ్ ట్యాక్స్‌లో రవాణా శాఖ కొంత మినహాయింపు ఇస్తున్నా, అది ప్రజలను పెద్దగా ఆకర్షించడం లేదు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తనిఖీలు సక్రమంగా జరగకపోవడం, డొక్కు వాహనాలపై కఠిన చర్యలు లేకపోవడం వల్ల అవి రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతున్నాయి. కొత్త వాహనాలు (బీఎస్-6)తో పోలిస్తే, పాత వాహనాలు 20 నుంచి 50 శాతం ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తాయని పర్యావరణ నిపుణులు పదే పదే హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌లో వాయు కాలుష్యాన్ని నియంత్రించాలంటే.. కాలం చెల్లిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలకు స్క్రాపేజ్ పాలసీపై అవగాహన కల్పించి.. మరింత ప్రోత్సాహకాలను అందించాల్సిన అవసరం ఉంది. లేకపోతే.. ఈ కాలుష్యం నగర ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

# ఏళ్లనాటి ట్రాఫిక్ కష్టాలకు చెక్.. ఎలివేటెడ్ కారిడార్‌కు లైన్ క్లియర్, ఇక తగ్గేదేలే..!

హైదరాబాద్:హైదరాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలకు తెరపడనుంది. సికింద్రాబాద్-మల్కాజిగిరి మార్గంలో నిర్మించే 6 కి.మీ పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రక్షణ శాఖ, %+ఎవీజ% మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కారిడార్ నిర్మాణానికి వారం రోజుల్లో టెండర్లు పిలిచి.. 2 నెలల్లో పనులు మొదలుపెడతామని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో ఆయా ప్రాంతాల ప్రజల ప్రయాణ సమయం, ట్రాఫిక్, కాలుష్యం గణనీయంగా తగ్గుతాయి.హైదరాబాద్‌లోని కంటోన్మెంట్ ప్రాంతంలో ఏళ్లనాటి ట్రాఫిక్ కష్టాలకు తెరపడనుంది. సికింద్రాబాద్-మల్కాజిగిరి మార్గంలో రూ.960 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఎట్టకేలకు మార్గం సుగమమైంది. రక్షణ శాఖ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మధ్య నెలకొన్న భూ వివాదం పరిష్కారమై, సోమవారం కుదిరిన సయోధ్యతో పనులు వేగవంతం కానున్నాయి.సఫిల్‌గూడ, మల్కాజిగిరి, ఆర్కేపురం, సైనిక్‌పురి, ఈసీఐఎల్ ప్రాంతాల నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లడానికి ప్రజలు ప్రధానంగా ఆర్మీ ఆర్డినెన్స్ సర్కిల్ రహదారులపై ఆధారపడతారు. అయితే ఈస్ట్ మారేడుపల్లి%ూజ గేటును సైన్యాధికారులు అప్పుడప్పుడు మూసేయడం వల్ల ప్రజలు 5 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి మల్కాజిగిరి మీదుగా మెట్టుగూడ వద్ద సికింద్రాబాద్ చేరుకోవాల్సి వచ్చేది. ఇది ప్రజలకు కాలయాపనతో పాటు ఇంధన వ్యయాన్ని పెంచేది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రతిపాదించారు.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ. కర్ణన్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో జీహెచ్ఎంసీ, రక్షణశాఖ, రెవెన్యూ అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. %ూజ%లోని 8.8 కిలోమీటర్ల పొడవైన 4 రోడ్లకు ప్రత్యామ్నాయంగా 6 కిలోమీటర్ల 100 అడుగుల వెడెల్పుతో ఎలివేటెడ్ కారిడార్‌ను జీహెచ్ఎంసీ నిర్మించనుంది. ఈ నిర్మాణంతో రక్షణ శాఖ 35 ఎకరాల భూమిని కోల్పోవడంతో పాటు కొన్ని భవనాలను కూడా కూల్చాల్సి వస్తుంది.గతంలో రక్షణ శాఖకు రూ.442 కోట్ల నష్టపరిహారం చెల్లిస్తామని జీహెచ్ఎంసీ ప్రతిపాదించగా.. రక్షణ శాఖ దానికి సమానమైన భూమిని కోరింది. దీనిపై ఇన్నాళ్లూ ఏకాభిప్రాయం కుదరలేదు. తాజా ఒప్పందం ప్రకారం జీహెచ్ఎంసీ అల్వాల్, శామీర్‌పేట, జవహర్‌నగర్ తదితర మండలాల పరిధిలో 100 ఎకరాల భూమిని రక్షణ శాఖకు బదలాయించనుంది. అదనంగా మరో 7 ఎకరాల భూమికి పరిహారం చెల్లించకుండా ఏటా లీజు రుసుము చెల్లించే విధంగా ఒప్పందం కుదిరింది.ఈ కారిడార్



నిర్మాణంతో సికింద్రాబాద్-కంటోన్మెంట్ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ట్రాఫిక్ రద్దీ తగ్గి, వాహన కాలుష్యం కూడా తగ్గుముఖం పడుతుంది. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరుతుంది. కమిషనర్ కర్ణన్ ఆదేశాల మేరకు, పైవంతెన పనులకు వారం రోజుల్లో టెండర్లు పిలవనున్నారు. రాబోయే 2 నెలల్లో పనులు ప్రారంభమై, వేగంగా పూర్తవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. హైదరాబాద్‌కు చెందిన కుటుంబం సజీవదహనం



హైదరాబాద్: అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం సజీవ దహనమైంది. సుచిత్రకు చెందిన శ్రీవెంకట్ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా.. వీరు ప్రయాణిస్తున్న కారును మినీ ట్రక్కు ఢీకొట్టింది. ఆ వెంటనే కారులో మంటలు చెలరేగి కుటుంబ సభ్యులు నలుగురు సజీవదహనమయ్యారు. ఈ ఘటనతో వారి కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది.అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం సజీవదహనమైంది. నగరంలోని సుచిత్రకు చెందిన శ్రీవెంకట్ (40), తేజస్విని (36) దంపతులు కాగా.. వారి ఇద్దరు పిల్లలు సిద్ధార్థ (9), మృదా (7)లతో కలిసి సెలవులకు అమెరికాలోని డల్లాస్ వెళ్లారు. అక్కడి నుంచి అట్లాంటాలోని సోదరి ఇంటికి కారులో వెళ్లి తిరిగి డల్లాస్ వస్తుండగా ఈ దారుణం చోటుచేసుకుంది.గ్రీన్ కౌంటీ వద్ద రాంగ్ రూట్‌లో వచ్చిన ఓ మినీ ట్రక్కు వీరి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో మంటలు చెలరేగి నలుగురూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారు పూర్తిగా కాలి బూడిదైపోయింది. పోలీసులు డీఎన్ఏ నమూనాలను సేకరించి, మృతదేహాలను బంధువులకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ దుర్ఘటన శ్రీవెంకట్ కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న శ్రీవెంకట్, తేజస్వినిల వివాహం 2013లో జరిగింది. ఎన్నో ఆశలతో అమెరికాలో అడుగుపెట్టి జీవితంలో ఇప్పుడెప్పుడే స్థిరపడుతున్న సమయంలో అనుకోని ప్రమాదం వారి ఆశలను బూడిద చేసింది. వారి మృతదేహాలను స్వదేశానికి రప్పించేందుకు బంధువులు ప్రయత్నాలు చేస్తున్నారు.కాగా, ఇటీవలి కాలంలో విదేశాల్లో తెలుగువారు ప్రమాదాలు, అనారోగ్యం, ఇతర కారణాలతో మరణిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం ఫిలిప్పీన్స్‌లో ఒక తెలుగు వైద్య విద్యార్థి గుండెపోటుతో మృతి చెందడం కూడా ఇలాంటి దురదృష్టకర సంఘటనలలో ఒకటి. పుట్టిన రోజు నాడే ఆ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. ఉన్నత చదువులు, మెరుగైన అవకాశాల కోసం విదేశాలకు వెళ్తున్న తెలుగు వారికి ఇలాంటి విషాదాలు చోటు చేసుకోవడం వారి వారి కుటుంబాల్లో తీవ్ర ఆవేదనను నింపుతోంది. విదేశాల్లో ఉంటున్న వారు, వెళ్లేవారు మరింత అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. తెలియని ప్రదేశాలకు వెళ్లటం, ఈత రాకపోయిన స్విమ్మింగ్ ఫూల్‌లలోకి దిగటం, డ్రైవింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

# పట్టాలపై ఎగిరిపడ్డ స్కూల్ బస్- విద్యార్థులు దుర్మరణం



న్యూఢిల్లీ : తమిళనాడులో విషాదకర ఘటన చోటు చేసుకుంది. పట్టాలు దాటుతున్న ఓ స్కూల్ బస్సును రైలు ఢీ కొట్టింది. ఈ ఘటనలో అయిదుమంది విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు.ఈ ఉదయం 7:45 నిమిషాల సమయంలో కడలూర్ జిల్లాలో ఈ దుర్ఘటన సంభవించింది. జిల్లాలోని సెమ్మంగుప్పం సమీపంలో కడలూర్- ఆలప్పాక్కం స్టేషన్ల మధ్య రైల్వే గేటు దాటుతున్న సమయంలో స్కూల్ బస్సును నంబర్ 56813 విల్లుపురం-మైలాడుథురై పాసింజర్ వేగంగా ఢీ కొట్టింది.నిత్యం స్కూల్ బస్సులు సహా పలు వాహనాలు ఈ గేట్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, సరకు రవాణా వాహనాలు వందల సంఖ్యలో దీని మీదుగా తిరుగాడుతుంటాయి. రైలు వచ్చే సమయాల్లో ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉంటారు.ఈ క్రమంలో ఈ ఉదయం స్కూల్ బస్సు రైల్వే గేటు వద్దకు చేరుకున్న సమయంలోనే పాసింజర్ రైలు వస్తోన్న సమాచారం అందడంతో దాన్ని మూసివేయడానికి గేట్ కీపర్ ప్రయత్నించాడు. స్కూల్ బస్ డ్రైవర్ ఆయనను బతిమాలాడు. ఇప్పటికే ఆలస్యం అయిపోయిందని, బస్ వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని కోరాడు. దీంతో బస్సు పట్టాలు దాటడానికి గేట్ కీపర్ అంగీకరించాడు.పట్టాలు దాటుతున్న సమయంలో ఈ పాసింజర్.. బలంగా బస్సును ఢీ కొట్టింది. కొన్ని మీటర్ల వరకు ఈడ్చుకెళ్లింది. దీని ధాటికి స్కూల్ బస్సు మొత్తం నుజ్జుగుజ్జు అయింది. రైల్వే ట్రాక్ నుండి దూరంగా పడిపోయింది. ఈ ప్రమాదంలో అయిదుమంది విద్యార్థులు మృతి చెందారు. సుమారు 10 మంది విద్యార్థులకు గాయాలు అయ్యాయి.బస్సును రైలు ఢీకొనడం చూసిన వెంటనే స్థానికులు, వాహనదారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యల్లో దిగారు. బస్సులో చిక్కుకున్న పిల్లలను బయటికి తీశారు. అంబులెన్స్, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను కడలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కొత్తగా 157 ప్రభుత్వ పాఠశాలలు వచ్చేస్తున్నాయ్..!



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థుల చదువుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ నగరాల్లోని బస్తీల్లో కనీసం 20 మంది విద్యార్థులు ఉన్న ఏరియాల్లో సర్కారు బడులు లేని చోట ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొత్తం 571 ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా 157 స్కూల్స్ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. 63 గ్రామీణ ప్రాంతాలు 94 పట్టణ నగర ప్రాంతాల్లో ఈ 157 ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు చేయాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలల ఏర్పాటుకు కావలసిన సౌకర్యాలు ఫర్నిచర్ సిబ్బంది బడ్జెట్ వంటివి ఆయా జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు సమకూర్చుకోవాలంటూ విద్యాశాఖ అధికారులకు సూచనలు జారీ చేశారు.

మొత్తం 571 స్కూల్స్ త్వరలో ఏర్పాటు

రాష్ట్రంలో పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో కనీసం 20 మంది విద్యార్థులు ఉండి ఆ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు లేని ప్రాంతాలను గుర్తించి అధికారులు పాఠశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం 212 గ్రామీణ, 359 పట్టణ ప్రాంతాల కాలనీలు గుర్తించింది. ఈ ఏరియాల్లో 571 పాఠశాలలను నెలకొల్పుతామని ఇప్పటికే ప్రకటించింది. తొలిదశలో 157 పాఠశాలలను ప్రారంభిస్తూ ఆదేశాలు ఇచ్చింది.

# నెల్లూరు, సూళ్లూరు పేట రూట్లో వెళ్తున్నారా ? మీ కోసమే రైల్వే ఈ అలర్ట్..!


అమరావతి :ఏపీలోని నెల్లూరు, సూళ్లూరుపేటతో పాటు ఆ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులకు రైల్వేశాఖ ఇవాళ అలర్ట్ జారీ చేసింది. ఈ మార్గంలో జరుగుతున్న ట్రాఫిక్ నిర్వహణ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. కాబట్టి ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగావారు కోరుతున్నారు.ఈ నెల 8 (ఇవాళ), ఎల్లుండి ( జూలై 10) తేదీల్లో నెల్లూరు, సూళ్లూరుపేట నుంచి రాకపోకలు సాగించే మొత్తం 8 రైళ్లను దక్షిణ మధ్య రైల్వే తాత్కాలికంగా రద్దు చేసింది. ట్రాక్ మరమ్మత్తు పనులు పూర్తి కాగానే తిరిగి ఈ మార్గంలో రైళ్ల రాకపోకలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మార్గంలో రద్దు చేసిన రైళ్లలో సూళ్లూరుపేట-నెల్లూరు మధ్య ప్రయాణించే రైలు నంబర్ 66035 ఇవాళ, ఎల్లుండి రద్దు చేశారు.
అలాగే నెల్లూరు నుంచి సూళ్లూరు పేటకు ప్రయాణించే రైలు నంబర్ 66036 కూడా ఇవాళ, ఎల్లుండి రద్దయింది.మరోవైపు చెన్నై సెంట్రల్ సబర్బన్ నుంచి సూళ్లూరుపేటకు ప్రయాణించే రైలు నంబర్ 66029 కూడా ఇవాళ, ఎల్లుండి రద్దయింది. దీంతో పాటు సూళ్లూరు పేట నుంచి చెన్నై సెంట్రల్ సబర్బన్ కు వెళ్లాల్సిన రైలు నంబర్ 66030 కూడా రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రేపు మాత్రం ఈ రైళు యథావిధిగా రాకపోకలు సాగిస్తాయి. ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా ఈ రెండు రోజులు మాత్రమే ఆయా రైళ్లు రద్దయ్యాయి. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి ప్రయాణాలు ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

# కాలుకు సర్జరీ చేస్తే గుండె ఆగిపోయిందట!..



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో దారుణం చోటు చేసుకుంది. కాలికి ఇన్‌ఫెక్షన్ సోకడంతో ఆస్పత్రికి వచ్చిన ఐదేళ్ల బాలుడి నిండు ప్రాణాలు తీశారు వైద్యులు. ఈ ఘటన బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని టీఎక్స్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే.. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవల్లి మండలం మెండపల్లి గ్రామానికి చెందిన సిరిసాట్ తులసీరామ్(5) అనే బాలుడు గత కొంతకాలంగా ఆస్టియోమైలైటిస్ (బోన్ ఇన్ఫెక్షన్) అనే ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో 8 నెలల క్రితం బంజారాహిల్స్ రోడ్ 12లోని టీఎక్స్ ఆస్పత్రిలో చేరగా.. అక్కడి వైద్యులు సర్జరీ చేశారు. కోలుకుంటున్నాడులే అనుకుంటున్న తరుణంలో శుక్రవారం చిన్నారికి కాలికి ఇన్‌ఫెక్షన్ సోకడంతో కుటుంబసభ్యులు మరోసారి టీఎక్స్ ఆస్పత్రిలో పరుగెత్తారు. అక్కడి వైద్యులు ఆదివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో బాలుడి కాలుకు ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ చేసిన కాసేపటికే బాలుగి కాలు మొత్తం నీలం రంగులోకి మారింది.దీంతో అదే రోజు రాత్రి 11గంటల ప్రాంతంలో బాలుడికి మరో సర్జరీ చేస్తామన్నారు. అయితే ఏం జరిగిందో తెలియదుగానీ సోమవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో బాబుకు హార్ట్ స్ట్రోక్ వచ్చిందని, ఉదయం 8 గంటలకు చనిపోయాడని పసివాడి బాడీని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో కుటుంబసభ్యులు ఆగ్రహానికి గురయ్యారు. వైద్యుల నిర్వకం వల్లనే తమ బిడ్డ మృతి చెందాడంటూ బంధువులు నిరసనకు దిగారు. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు వైద్యుల నిర్లక్ష్యం వల్ల బాలుడు మృతి చెందినట్లు భావిస్తే ఫిర్యాదు ఇవ్వాలని, కేసు నమోదు చేసి విచారణ చేస్తామని తెలిపారు. అనంతరం ఆస్పత్రి యాజమాన్యం నష్టపరిహారం అందించడ ంతో బాలుడి మృతదేహాన్ని తీసుకుని బంధువులు వెళ్లిపోయారు.

# వైఎస్సార్ జయంతి వేళ.. తెరపై సాయిరెడ్డి: ప్రజా సేవ దిశగా..



అమరావతి : నేడు- దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ ఉదయం కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఆయన సతీమణి వైఎస్ విజయమ్మ, వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఆయన భార్య వైఎస్ భారతి నివాళి అర్పించారు.వైఎస్ఆర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వైఎస్ జగన్.. సోమవారం సాయంత్రమే తాడేపల్లి నుంచి ఇడుపులపాయకు చేరుకున్న విషయం తెలిసిందే. గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం ఇడుపులపాయకు చేరుకున్నారు. రాత్రి అక్కడే బస చేశారు.ఈ ఉదయం వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్నారు. అక్కడే ఉన్న విగ్రహానికి పూలమాల వేశారు. వైఎస్ విజయమ్మ, భారతితో కలిసి నివాళి అర్పించారు. సమాధిపై పూలమాలను ఉంచి మౌనం పాటించారు. ఆ సమయంలో జగన్ వెంట కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు.జగన్ నివాళి అర్పించి వెళ్లిన తరువాత ఆయన చెల్లెలు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ వైఎస్ షర్మిల.. ఘాట్ వద్దకు చేరుకున్నారు. తండ్రికి నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ తన జీవితాన్ని అంకితం చేశారని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దార్శనికుడని స్మరించుకున్నారు. అచంచల నిబద్ధత, నిస్వార్థ సేవకు వైఎస్సార్ చిరకాలం గుర్తుంటారని అన్నారు.వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని రాజ్యసభ మాజీ సభ్యుడు వీ విజయసాయి రెడ్డి ఆయనకు నివాళి అర్పించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నానని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలతో ఉమ్మడి ఏపీలో పేదలకు గౌరవప్రదమైన జీవితాన్ని వైఎస్సార్ అందించారని అన్నారు.తన హయాంలో ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు సరికొత్త ఆశలను కల్పించారని సాయిరెడ్డి అన్నారు. పేదవాడికి ఉచితంగా కార్పొరేట్ వైద్య సదుపాయాన్నికల్పించిన మహనీయుడని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను అందించిన అసాధారణ నాయకుడని చెప్పారు. ఆయన దార్శనిక నాయకత్వం మనల్ని ప్రజా సేవ చేయడానికి ప్రేరేపిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.

# మల్లారెడ్డి విద్యార్థుల సత్తా.. అమెజాన్‌లో భారీ ప్యాకేజీతో కొలువులు!

మేడ్చల్ : ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్‌లో నగరానికి చెందిన ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థునులు భారీ ప్యాకేజీతో కొలువులు సొంతం చేసుకున్నారు. ఏడాదికి ఏకంగా రూ.46 లక్షల ప్యాకేజీతో ఇంజనీరింగ్ చివరి ఏడాది చదువుతుండగానే ఆఫర్ వచ్చింది. వివరాల్లోకెళ్తే.. హైదరాబాద్ శివారు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఇంజినీరింగ్ చివరి సంవత్సరంలో ఉండగానే భారీ వేతన ప్యాకేజీతో ప్రఖ్యాత ఐటీ సంస్థ అమెజాన్‌లో కొలువులు సొంతం చేసుకున్నారు.సీఎస్ఈ చివరి ఏడాది చదువుతున్న శృతి, శ్రీశ్రావ్యలు ఈ ఏడాది జరిగిన క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో రూ.46 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీర్లుగా అమెజాన్‌లో నియామకమయ్యారు. 2021-2025 బ్యాచ్‌కు ఇదే అత్యున్నత ప్యాకేజీ అని కాలేజీ ప్రిన్సిపల్ మాధవీలత తెలిపారు. ప్రఖ్యాత సంస్థలో అత్యున్నత వార్షిక వేతనంతో కొలువులు దక్కించుకున్న కళాశాలకు చెందిన విద్యార్థినులను ఆమె అభినందించారు. వీరి విజయం విద్యార్థులు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.

టీజీపీఎస్సీ గ్రూప్ 1పై తీర్పు వాయిదా

తెలంగాణ గ్రూప్ 1 పరీక్షపై వివాదం కొలిక్కివచ్చింది. దీనిపై దాఖలైన వ్యాజ్యాలపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. టీజీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్షలను రద్దుచేయాలని కొందరు కోరితే.. రద్దు చేయరాదంటూ ఎంపికైన అభ్యర్థులు వేసిన పిటిషన్లపై హోరాహోరీగా వాదనలు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎంపికలు చేపట్టారంటే పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. పరీక్షకు మొత్తం 21 వేల మంది హాజరైతే కేవలం 5 వేల మందికే రీవాల్యుయేషన్ జరపడం వివక్ష కిందకు వస్తుందన్నారు. దీనిపై టీజీపీఎస్సీ తరఫు న్యాయవాదులు సమాధానం ఇస్తూ.. అవకతవకలు జరిగాయనడానికి రుజువులు చూపలేదని తెలిపారు. సందేహాలున్న చోట్ల మూల్యాంకనం జరిపారని అన్నారు. తెలుగు మీడియంలో రాసిన వారు తక్కువమంది అర్హత పొందారనే వాదన సరికాదని అన్నారు. ఇరు వాదనలు విన్న జస్టిస్ రాజేశ్వర్‌రావు తీర్పును రిజర్వ్ చేశారు.




# వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నల్లపురెడ్డి ప్రసన్న షాకింగ్ వ్యాఖ్యలు-కోవూరులో రచ్చరచ్చ..!



నెల్లూరు : జిల్లా కోవూరులో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. గత కొన్నేళ్లుగా కోవూరులో రాజకీయాల్ని శాసిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికీ, తాజాగా ఆయన స్థానం ఆక్రమించిన మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికీ వార్ తారా స్థాయికి చేరుకుంది. అంగబలం, అర్థబలం కలిగిన వారు కావడంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం కాస్తా ఇప్పుడు రోడ్డు రాజకీయాల వరకూ వెళ్లిపోయింది. నిన్న ప్రసన్న ఇంటిపై టీడీపీ నాయకులు దాడులు చేయగా.. ఇవాళ దానికి నిరసనగా వైసీపీ ఆందోళనలు చేపట్టింది. దీంతో టీడీపీ మహిళా నేతలతో పోటీ నిరసనలకు దిగింది.కోవూరులో గత ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యేగా బరిలోకి దిగిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎంట్రీ సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి నచ్చలేదు. దీంతో ఆమెపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం మొదలుపెట్టారు. ఈ వ్యాఖ్యలతో మనస్తాపం చెందిన ప్రశాంతి రెడ్డి ఓసారి ఎన్నికల ప్రచార సభలోనే కంటతడి పెట్టుకున్నారు. ఆ జడిలో నల్లపురెడ్డి ఎన్నికల్లో కొట్టుకుపోయారు. దీంతో ఎమ్మెల్యేగా గెలిచిన ప్రశాంతిరెడ్డి నియోజకవర్గంలో తన స్థానం సుస్థిరం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదే క్రమంలో తాను పీహెచ్ డీ చేశానని, ప్రసన్న ఏం చేశారంటూ ప్రశ్నిస్తూ విమర్శలు చేశారు.ఈ నేపథ్యంలో మరోసారి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని టార్గెట్ చేశారు. ఆమె అన్నింట్లోనూ పీహెచ్‌డీ చేసిందంటూ ఎద్దేవా చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని బ్లాక్ మెయిల్ చేసి రెండో పెళ్లి చేసుకుందంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఎమ్మెల్యేతో పాటు టీడీపీ వర్గాలు మండిపడ్డాయి. ఈ వ్యాఖ్యలకు నిరసనగా నిన్న టీడీపీ వర్గాలు ప్రసన్న ఇంట్లో లేని సమయంలో దాడి చేసి విధ్వంసం చేశాయి. విషయం తెలుసుకున్న వైసీపీ నేతలు ఇవాళ నిరసనలకు దిగారు.అయితే నల్లపురెడ్డి ఇంటిపై దాడితో తమకు సంబంధం లేదని ఇవాళ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. దాడుల సంస్కృతి తమది కాదన్నారు. ప్రసన్నకుమార్ వల్ల చాలా మంది బాధపడ్డారని, వారిలో ఎవరో ఒకరు దాడి చేసి ఉండొచ్చన్నారు.నల్లపురెడ్డి తనపై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలను.వైసీపీ నేతలు మీ ఇంట్లో మహిళలకు చూపించండని ప్రశాంతిరెడ్డి సవాల్ చేశారు. నల్లపురెడ్డివ్యాఖ్యలను జగన్ సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. అయితే ప్రసన్నను ముందుగా ప్రశాంతిరెడ్డి రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం వల్లే ఆయన కౌంటర్ ఇచ్చారంటున్నారు.

# Kerala Government Invited 'Spy' Jyoti Malhotra For Tourism Campaign, RTI Reveals

Jyoti Malhotra, the travel vlogger from Sirsa, Haryana, arrested in May 2025 on espionage charges, was previously hosted by the Kerala government as part of a state-funded tourism promotion campaign. An RTI query has revealed that Malhotra was among 41 influencers invited under the Kerala Tourism Department's outreach initiative aimed at promoting the state globally.According to a report in Mathrubhumi, the Kerala government covered the travel, accommodation, and food expenses of the influencers and engaged a private agency to assist them in video production. Malhotra, now under investigation for alleged links to Pakistani intelligence, visited Kerala as part of this program before her arrest.During her state-sponsored visit, Malhotra traveled to Kochi, Kannur, Kozhikode, Alappuzha, Munnar, and Thiruvananthapuram. She created vlogs featuring Theyyam performances and scenic landscapes, which were later shared on her YouTube channel Travel with Jo and other platforms.The revelation has triggered political backlash, with opposition parties targeting the Left-led Kerala government for failing to vet influencers properly. BJP spokesperson Shehzad Poonawalla wrote on X: "RTI reveals Pakistani spy Jyoti Malhotra visited Kerala on Left government invite & was state guest in a sense courtesy Tourism Dept. So Bharat Mata is blocked and Pak Spies are given RED CARPET by Left? Tourism Minister Mohammad Riyas is son-in-law of Vijayan. He should be



sacked... and investigated."Tourism Minister PA Mohammed Riyas defended the campaign, stating that Malhotra was one of many influencers invited to promote Kerala. "Everything was done transparently and in good faith. No one could have foreseen this. This is not a government that facilitates espionage," he said. He dismissed the controversy as "pure propaganda" and said the government "would never knowingly invite a spy."Malhotra was arrested following the Pahalgam terror attack and Operation Sindoor. Haryana Police later said she was being groomed as an asset by Pakistani intelligence. Agencies are now investigating whether her travel videos were used as a cover to gather sensitive information. Notably, she visited Pakistan shortly before the Pahalgam attack, which killed 26 civilians. A viral video of her shopping in Lahore surrounded by armed men with AK-47s suggested she had access to high-level protection in Pakistan - far beyond what is typical for a vlogger.

## UAE's Golden Visa Scheme Triggers Meme Fest On Internet




The United Arab Emirates has introduced a new nomination-based Golden Visa system, transforming its long-term residency programme. Unlike the previous requirement of investing at least AED 2 million (around ?4.66 crore) in property or business, eligible individuals from India and Bangladesh can now secure this visa by paying a one-time fee of AED 1,00,000 (approximately ?23.3 lakhs).This change offers a simpler path to long-term residency without significant financial commitments.
UAE s New Nomination-Based Golden Visa A Simplified Path For Indians And BangladeshisSocial media platforms have been buzzing with reactions since the announcement. Memes and witty commentary have flooded timelines, with users creating spoofed passports and fictional bank loan approvals.One viral post humorously stated, "Patriotism leaving my body as soon as I read Dubai is offering Golden Visa for ?23L." Another user quipped that the news serves as an IQ test for India's wealthiest.The UAE's new visa scheme is expected to attract over 5,000 Indian applicants within the first three months. India and Bangladesh are part of the pilot phase, with Rayad Group spearheading efforts in India. Rayad Kamal Ayub, Managing Director of Rayad Group, called it a "golden opportunity" for Indians aiming to live and work in the UAE long-term.For many Indians dreaming of a better life abroad, this nomination-based Golden Visa represents more than just a trending topic—it could be the golden ticket they've been seeking. The initiative has sparked enthusiasm among those aspiring to relocate to the UAE.The internet has become a battleground of memes following the UAE's announcement. Users on X shared satirical takes on how to fund this visa, with one suggesting taking personal loans from SBI and PNB as "Mallya's third law of immigration." The humour reflects both excitement and scepticism about this new opportunity.This revamped visa programme eliminates hefty investment requirements, making it accessible to more people. By allowing direct nominations and applications under this scheme, it simplifies the process for potential residents from India and Bangladesh.The UAE's innovative approach to residency is not only reshaping social media conversations but also providing tangible opportunities for those looking to establish themselves in the region.As interest grows, many are eager to see how this programme unfolds in its initial phase.

## Demolition Drive Against Properties Of UP's Chhangur Baba, Mastermind In Religious Conversion Gang



The Uttar Pradesh administration, in the presence of police, took action on the properties belonging to Chhangur Baba aka Jalaluddin, who is the alleged mastermind of a religious conversion gang.Uttar Pradesh Chief Minister Yogi Adityanath has said that the BJP government is "fully committed to the dignity and safety of sisters and daughters" as the early investigations have revealed that Baba was involved in anti-social and anti-national activities.The properties of the accused and all criminals associated with his gang will be confiscated, and strict legal action will be taken against them. There is no place in the state for those who disrupt peace, harmony, and the safety of women. They will be punished in accordance with the law in a manner that serves as an example for society."Jalaluddin alias Chhangur Baba and co-accused Neetu alias Nasreen, who were arrested on Saturday, are residents of Madhpur in Balrampur district, PTI reported citing an official statement. The case has been lodged at Gomtinagar police station in Lucknow under various sections of the Indian Penal Code and the Uttar Pradesh Prohibition of Unlawful Religious Conversion Act, 2021.As per the officials, the accused acted in an organised manner to convert individuals from Hindu and non-Muslim communities to Islam. "The poor, helpless labourers, weaker sections, and widowed women were lured with incentives, financial aid, promises of marriage, or forced through intimidation, in violation of established procedures for religious conversion by the accused," the statement said.It is reported that earlier Naveen alias Jamaluddin and Mehboob (Jalalu ddin's son) were arrested on April 8. Both are currently lodged in Lucknow District Jail, the statement said.Jamaluddin alias Chhangur Baba is accused of targeting girls from several communities and even maintained a 'rate list' for conversions, officials said. The shocking revelation has sparked statewide outrage.Chauhan called his actions a "well-orchestrated conspiracy" and that "our daughters are not laboratories to test the toxic ideology of forced conversion." People who deceive girls and rob them of their faith are enemies of society, she said, claiming that such criminals deserve the death penalty.The Uttar Pradesh Anti-Conversion Law, formally known as the Uttar Pradesh Prohibition of Unlawful Conversion of Religion Act, 2021, and its subsequent amendments, is a legislative framework aimed at prohibiting unlawful religious conversions in the state. It seeks to prevent conversions from one religion to another that are achieved through misrepresentation, force, undue influence, coercion, allurement, fraudulent means, or solely for marriage.

## Virat Kohli And Anushka Sharma Attend Wimbledon To Cheer For Novak Djokovic

Star cricketer Virat Kohli on Monday attended Novak Djokovic's fourth-round match at Wimbledon with his wife, Bollywood actress Anushka Sharma. Djokovic faced Alex de Minaur and secured a victory after losing the first set 1-6. The Serbian tennis star won the subsequent sets 6-4, 6-4, 6-4 to advance in the tournament.Kohli expressed his admiration for Djokovic's performance on Instagram. He posted, "What a match, it was business as usual for the gladiator @djokernole." This message highlighted Kohli's appreciation for Djokovic's resilience and skill during the match.The Centre Court was filled with notable figures eager to watch Djokovic play. Among them were England cricketers Joe Root and James Anderson. Additionally,



eight-time Wimbledon champion Roger Federer was present to witness Djokovic's impressive comeback against de Minaur.Djokovic acknowledged Federer's presence during his on-court interview. He said, "I mean, it's probably the first time he's actually watching me-and I ended up winning the match. I'd lost the previous couple, so it was good to break that curse. It's fantastic to have Roger here: a huge champion, someone I've admired and respected deeply. "Following his victory over de Minaur, Djokovic is set to face Flavio Cobolli in the quarter-finals. Cobolli advanced by defeating Marin ili with scores of 6-4, 6-4, 6-7 (4-7), 7-6 (7-3) in a challenging fourth-round match.Djokovic further praised Federer by saying, "We've shared the stage for so many years, and it's wonderful to have him back at his favourite tournament, and in this setting. He's by far the most successful player here-without question."The presence of such esteemed personalities added an extra layer of excitement to an already thrilling day at Wimbledon.

# Cuddalore Train-Bus Accident: What Led To The Horrific Collision? Eyewitnesses Blame Gatekeeper



A horrific collision between a passenger train and a private school van near Semmankuppam in Cuddalore district has resulted in the deaths of three students and sparked widespread outrage over alleged negligence by the railway gatekeeper.The incident, which occurred this morning, has led to the arrest of gatekeeper Pankaj Sharma, who stands accused of failing to close the railway gate as the train approached.Cuddalore Train-Bus Accident What Led To The Horrific Collision Eyewitness Blame GatekeeperThe ill-fated private school van, carrying four students and the driver, was attempting to cross the railway tracks at an unmanned level crossing near Chemmanguppam when it was struck by a train en route to Chidambaram. Initial reports indicate the school van was thrown approximately 50 meters and overturned, its roof shattering into pieces upon impact. While two fatalities were reported early on, it was later confirmed that another student tragically lost his life in the accident. The remaining students and the van driver sustained injuries.Eyewitness accounts and preliminary investigations strongly point to the negligence of the railway gatekeeper as the primary cause of this devastating incident. Residents claim that the gatekeeper, identified as Pankaj Sharma from Uttar Pradesh, had a history of dereliction of duty, frequently failing to close the gate for approaching trains and often sleeping on the job."The school van usually passes between 7:30 and 7:35 AM in Semmangup. If the gate is always closed on time, the school van would wait," stated a local eyewitness. "Today the railway gate was not closed. So when the school van passed, the train had already arrived. The school van was dragged for about half a kilometer. When we saw the gatekeeper at that time, he was sleeping."

Cuddalore Train-Bus Accident What Led To The Horrific Collision Eyewitness Blame Gatekeeper

Another resident corroborated these claims, stating, "They close the gate at night and sleep. It is not the fault of the school van driver; they don't open it until dawn. Sometimes they come to have tea without opening the gate. Every time we go to the gatekeeper and advise him."Contrary to initial suggestions from Southern Railway that the school van driver urged the gatekeeper not to close the gate, eyewitnesses vehemently deny this, asserting that the gate was simply left open. "It is false information that the school van driver crossed the railway gate in a hurry. The school van went because the railway gate was not put up," an eyewitness emphasized.

Public Outcry and Investigation Underway

The tragic incident has sparked immense public outrage, with villagers from surrounding areas gathering at the accident site to express their anger and sorrow. The public's frustration was palpable, with many questioning the safety protocols at the railway crossing and the accountability of railway staff. One eyewitness even claimed that a person attempting to save the sleeping gatekeeper was electrocuted due to live wires at the scene - a detail that requires further investigation."Suddenly we heard a loud noise. The school van flew like a bird... So much noise... We could not go near it," recounted an emotional eyewitness.Pankaj Sharma has been suspended from his duties and subsequently arrested in connection with the accident. Both the local police and the railway department have launched a joint investigation to determine the full circumstances surrounding the collision and to ensure justice for the victims and their families. The incident serves as a stark reminder of the critical importance of vigilance and adherence to safety procedures at railway crossings to prevent such devastating tragedies.

# Trump Gets Second Nobel Peace Prize Nod, Courtesy Israeli PM Netanyahu



During a private dinner at the White House, Israeli Prime Minister Benjamin Netanyahu nominated US President Donald Trump for the 2026 Nobel Peace Prize. This nomination highlights Trump's role in West Asian diplomacy, particularly through the Abraham Accords. Netanyahu personally handed Trump a copy of the nomination letter, acknowledging his contributions to regional peace.The Abraham Accords, signed in 2020 during Trump's first term, were pivotal in establishing formal ties between Israel and several Arab nations, including the UAE, Bahrain, Sudan, and Morocco. These agreements marked a significant diplomatic shift in West Asia but did not address the Israeli-Palestinian conflict directly. Netanyahu's letter praises Trump for brokering these accords and creating "significant opportunities for peace" in the region.

Trump's Diplomatic Engagement

At the dinner, Trump expressed gratitude to Netanyahu for the nomination. He stated that receiving such recognition from Israel's Prime Minister was highly meaningful. Trump reiterated that he considers the Abraham Accords one of his administration's key achievements.Netanyahu's visit to Washington coincided with crucial ceasefire discussions related to Gaza. Before leaving Tel Aviv, he informed reporters about reaching a critical point in negotiations aimed at securing an agreement that would return hostages while safeguarding Israel's security interests.The Israeli military reported that 49 hostages remain in Gaza from an original count of 251 taken during Hamas's attacks in October 2023. Of these hostages, 27 are believed to have died. Netanyahu has consistently rejected Hamas ceasefire demands, including recent proposals mediated by Qatar and Egypt, which he deemed "unacceptable," according to Al Jazeera.In addition to Israel's endorsement, Pakistan also nominated Trump for the Nobel Peace Prize last month. The nomination credited him with "easing tensions with India" during his presidency. However, India has consistently denied any involvement by Trump in its affairs with Pakistan and opposes third-party mediation on such issues.

Pakistan's Nomination

The Pakistani nomination was submitted by Deputy Prime Minister Ishaq Dar despite calls from several politicians urging reconsideration after US airstrikes on Iranian nuclear facilities. Nonetheless, the letter had already been sent to the Nobel Peace Prize Committee.This series of nominations underscores Trump's perceived influence on international diplomacy during his tenure as US President. While opinions vary on his impact, these endorsements highlight his role in shaping global relations.

# AAIB Submits Preliminary Report On Air India 171 Plane Crash To Civil Aviation Ministry



The Aircraft Accident Investigation Bureau (AAIB) has submitted its preliminary report on the Air India Flight AI-171 crash in Ahmedabad to the Ministry of Civil Aviation and other relevant authorities. This report is based on initial findings from the investigation into the tragic incident that resulted in over 250 fatalities. Before this crash, AAIB often sent black boxes from damaged aircraft to overseas centres for decoding. Countries like the UK, USA, France, Italy, Canada, and Russia were frequently used. Indian labs lacked the necessary equipment for serious aviation accident data retrieval. However, this has changed with the establishment of a fully equipped AAIB Lab in Delhi.The Crash Protection Module (CPM) from the front black box was safely retrieved. On June 25, 2025, data from its memory module was successfully accessed and downloaded at the AAIB Lab. An identical black box known as a "golden chassis" was used to verify data recovery accuracy.One black box was found on a building rooftop at the crash site on June 13. The other was recovered from debris on June 16. The investigation is led by AAIB officials with technical members from various organisations including the Indian Air Force and Hindustan Aeronautics Limited (HAL).


International Collaboration in Investigation

The National Transportation Safety Board (NTSB) from the United States is also involved due to their role as the official investigative agency of the aircraft's design and manufacture country. The Director General of AAIB heads this probe.An aviation medicine expert and an Air Traffic Control officer are part of the team. NTSB representatives are currently stationed in Delhi, working closely with Indian authorities at the AAIB Lab. Boeing and GE officials are also present to assist technically.

Advancements in Black Box Decoding

Previously, black box decoding for crashes like Charkhi Dadri in 1996 was done abroad. In that case, IAC decoded it in Moscow while CVR analysis occurred in Farnborough, UK. Similarly, after the Mangalore crash in 2010, recorders were repaired and decoded by NTSB in America.In more recent incidents like Delhi's 2015 crash, Canada's Transportation Safety Board handled decoding at their engineering lab. For Kozhikode's 2020 crash, DGCA's flight recorder facility downloaded CVR and FDR data but needed NTSB assistance for processing.The new AAIB Lab can now decode Cockpit Voice Recorders (CVR) and Flight Data Recorders (FDR) domestically without relying on foreign facilities. This advancement marks a significant step forward for India's aviation safety capabilities.







# మూడో టెస్ట్‌కు ఇంగ్లండ్ జట్టులో మార్పులు.. స్టార్ ప్లేయర్ ఎంట్రీ



భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో ఇరు జట్లు ఒక్కో విజయం సాధించి సిరీస్‌ను 1-1తో సమం చేశాయి. ఈ నేపథ్యంలో మూడో టెస్ట్ మ్యాచ్ గురువారం(జులై 10) నుంచి చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో ప్రారంభం కానుంది. టీమిండియాతో జరగనున్న మూడో టెస్ట్ మ్యాచ్ కోసం 16 మంది సభ్యుల ఇంగ్లాండ్ జట్టును ప్రకటించారు. ఇంగ్లండ్ జట్టులో గాయం కారణంగా తొలి రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న స్టార్ పేస గస్ అట్కిన్సన్ తిరిగి జట్టులోకి వచ్చాడు. మిగతా జట్టులో ఎలాంటి మార్పులు లేవు.

ఇంగ్లండ్ జట్టులో కీలక మార్పులు

టీమిండియాతో జరిగిన రెండో టెస్టుకు ముందు మరో స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే మొదటి మ్యాచ్ గెలవడంతో ఇంగ్లాండ్ రెండో టెస్టులోనూ అదే జట్టును కొనసాగించింది. దీంతో జోఫ్రా ఆర్చర్‌కు తుది జట్టులో అవకాశం దక్కలేదు. మూడో టెస్ట్ తుది జట్టులో జోఫ్రా ఆర్చర్ లేదా గస్ అట్కిన్సన్‌లలో ఎవరో ఒకరికి అవకాశం దక్కుంది. ఇప్పటివరకు జరిగిన రెండు టెస్టుల్లో అంతగా ప్రభావం చూపని క్రిస్ వోక్స్ స్థానంలో జోఫ్రా ఆర్చర్ లేదా అట్కిన్సన్‌ను ఆడించే అవకాశం ఉంది. మిగతా జట్టు మొత్తం యధాతథంగా కొనసాగే అవకాశం ఉంది.


మూడో టెస్టు కోసం ఇంగ్లండ్ జట్టు ఇదే..

బెన్ స్టోక్స్(కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, ఓలీ పోప్, జో రూట్, జామీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్

రెండో టెస్ట్‌లో భారత్ ఘన విజయం

ఇంగ్లండ్ కంచుకోటగా భావించే బర్మింగ్‌హామ్‌లో టీమిండియా తొలిసారిగా ఇంగ్లండ్ జట్టును ఓడించింది. ఎడ్జ్‌బాస్టన్‌లో రెండో టెస్టులో ఇంగ్లండ్ 336 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. గతంలో ఈ వేదికపై ఇంగ్లండ్ జట్టుపై 8 టెస్టులు ఆడగా.. 7 మ్యాచ్‌ల్లో ఓటమిని చవిచూసింది. 1967 తర్వాత భారత జట్టు ఇంగ్లండ్ జట్టును వారి సొంతగడ్డపై ఓడించడం ఇదే తొలిసారి. 58 ఏళ్ల నిరీక్షణ ఇప్పుడు ఫలించింది. 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 271 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. ఆకాష్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేసి రెండో ఇన్నింగ్స్ లో 6 వికెట్లు పడగొట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టిన ఆకాష్ దీప్ మొత్తం 10 వికెట్ల ఘనతను సాధించాడు.రెండో టెస్టులో శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసి టీమిండియా గెలుపులో ప్రధాన పాత్ర పోషించాడు. అంతకు ముందు లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. నాలుగో టెస్ట్ మ్యాచ్ జులై 23 నుంచి ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో, ఐదో టెస్టు జులై 31 నుంచి ఓవల్‌లో జరగనుంది.

# వింబుల్డన్‌లో విరాట్ కోహ్లీ!



భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి భవిష్యత్తులో కేవలం వన్డే మ్యాచ్‌లలో మాత్రమే ఆడతానని వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన క్రికెట్ మైదానంలో కాకుండా వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌కు హాజరై సందడి చేశాడు. తన భార్య అనుష్కశర్మతో కలిసి దిగ్గజ ప్లేయర్ నొవాక్ జకోవిచ్ ఆడిన మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చాడు. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ సూట్-బూట్‌లో కనిపించి తన స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకున్నాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కోహ్లీ ఫోటోలలో ఆయన తన భార్య అనుష్కతో కలిసి మ్యాచ్‌ను ఆస్వాదిస్తూ కనిపించారు.నొవాక్ జకోవిచ్ ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్‌తో తలపడ్డాడు. జకోవిచ్ ఆరంభం అంత గొప్పగా లేదు. మొదటి రౌండ్ లో 1-6తో వెనుకబడ్డాడు. అయితే ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని నాలుగు రౌండ్ల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో విజయం సాధించాడు. ఈ విజయంతో జకోవిచ్ వింబుల్డన్ 2025 క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖరారు చేసుకున్నాడు.విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వింబుల్డన్ చూడటానికి రావడం ఇదే మొదటిసారి కాదు. పదేళ్ల క్రితం 2015లో కూడా ఈ జంట ఈ గొప్ప టెన్నిస్ టోర్నమెంట్‌ను చూసేందుకు హాజరయ్యారు. కొందరు అభిమానులు సోషల్ మీడియాలో వారి 2015, 2025 నాటి ఫోటోలను పక్కపక్కన పెట్టి పోల్చారు. ఈ రెండు ఫోటోలలో విరాట్ లుక్ పూర్తిగా భిన్నంగా కనిపించింది.విరాట్ కోహ్లీ వింబుల్డన్‌లో నోవాక్ జొకోవిచ్ సాధించిన విజయంపై స్పందించాడు. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో జకోవిచ్‌ను ప్రశంసిస్తూ, "ఎంత అద్భుతమైన మ్యాచ్. గ్లాడియేటర్‌కు ఎప్పటిలాగే ఇది సులభమైన పని" అని రాసుకొచ్చాడు. విరాట్ కోహ్లీ మద్దతుకు నొవాక్ జకోవిచ్ కూడా ధన్యవాదాలు తెలిపాడు.

# మీ అమ్మగారితో మాట్లాడుతా.. పెళ్లి ప్రపోజల్‌కి నిధి రియాక్షన్




సోషల్ మీడియా ద్వారా సెలబ్రిటీలు అభిమానులతో ముచ్చటించడం మనం రెగ్యులర్‌గా చూస్తూనే ఉంటాం. ప్రతి హీరోయిన్ చిట్ చాట్‌లో ఏదో ఒక ఫన్నీ మెసేజ్ లేదంటే కోపం తెప్పించే కామెంట్ చూస్తూనే ఉంటాం. కొందరు హీరోయిన్స్ కోపం తెప్పించే విధంగా అభిమానులు కామెంట్స్ చేసిన, అసభ్యంగా ప్రశ్నించినా కూడా కూల్‌గానే ఉంటారు. కొందరు వాటిని లైట్ తీసుకుని వదిలేస్తే, కొందరు మాత్రం వాటికి ఫన్నీగా సమాధానం ఇస్తారు, కొద్ది మంది మాత్రమే వాటికి సీరియస్‌గా స్పందిస్తారు. ఆ మధ్య ఒక హీరోయిన్‌ను పెళ్లి చేసుకుందాం అంటూ ఒక అభిమాని సోషల్ మీడియా చిట్ చాట్ సమయంలో అడిగాడు. అందుకు ఆ హీరోయిన్ లైట్‌గానే తీసుకుని సరదాగా రిప్లై ఇచ్చింది.తాజాగా అందాల నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో అభిమానులతో ఆస్క్ నిధి అంటూ చిట్ చాట్ చేసింది. అభిమానులు అడిగిన ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. చాలా మంది మీరు చాలా అందంగా ఉంటారు, మీ సినిమాలు బాగుంటాయని చెప్పుకొచ్చారు. కొందరు మీ సినిమాలు ఏంటి, మీ పెళ్లి ఎప్పుడు అంటూ ప్రశ్నించారు. ఇక ఆకతాయిలు కొందరు మిమ్మల్ని ప్రేమిస్తున్నాను అంటూ కామెంట్ చేయడం, మీ సమాధానం ఏంటి అంటూ ప్రశ్నించడం చేశారు. వాటిల్లో కొన్నింటిని తీసుకుని నిధి అగర్వాల్ తనదైన శైలిలో సమాధానం ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. నిధి అగర్వాల్ ను ఒక అభిమాని మాత్రం.. మీ అమ్మగారి ఫోన్ నెంబర్ ఇస్తే మన పెళ్లి సంబంధం గురించి మాట్లాడతా' అన్నాడు.అభిమానుల నుంచి అప్పుడప్పుడు ఇలాంటి ప్రశ్నలు, ఫన్నీ కామెంట్స్, పెళ్లి గురించిన ప్రశ్నలు వస్తూనే ఉంటాయి. వాటికి హీరోయిన్స్ సీరియస్‌గా స్పందించకుండా సింపుల్‌గా నవ్వి ఊరుకుంటే సరిపోతుంది. హీరోయిన్ నిధి అగర్వాల్ సైతం సింపుల్‌గా సమాధానం ఇచ్చింది. అతడి ప్రశ్నకు.. అవునా... నాటీ అంటూ క్యూట్‌గా రియాక్ట్ అవ్వడంతో అంతా నిధి అగర్వాల్‌ను అభినందిస్తున్నారు. ఇలాంటి రియాక్షన్‌ను అతడు కూడా ఊహించి ఉండదు. అతడి కామెంట్‌కు సమాధానం రావడంతో ఫుల్ హ్యాపీ ఫీల్ అవుతూ ఉంటాడు. నాటీ అంటూ క్యూట్‌గా అతడిని సంబోధించడంతో నిధి అగర్వాల్ మంచి మనసును చాలా మంది అభినందిస్తున్నారు.నిధి అగర్వాల్ నటించిన 'హరి హర వీరమల్లు' సినిమా ఈనెలలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా ప్రమోషన్‌లో భాగంగానే నిధి అగర్వాల్ అభిమానులతో చిట్ చాట్ చేసింది. పవన్ కళ్యాణ్‌తో సినిమా కావడంతో ఈ సినిమాపై అందాల నిధి చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా హిట్ అయితే టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. ఇదే ఏడాదిలో ప్రభాస్‌తో నటిస్తున్న రాజాసాబ్ సినిమాతోనూ ప్రేక్షకుల ముందుకు నిధి అగర్వాల్ రాబోతుంది. ఆ సినిమా హిట్ అయ్యి, తన పాత్రకు గుర్తింపు లభిస్తే పాన్ ఇండియా రేంజ్లో నిధి అగర్వాల్ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకే ఈ 2025 సంవత్సరం నిధి అగర్వాల్ కి అత్యంత కీలకం. మరి ఆమె లక్ ఈ ఏడాదితో మారుతుందా అనేది చూడాలి.

# టైగర్ బ్యూటీ అల్టీమేట్ అందాల ఫోజ్



'సేవ్ ది టైగర్స్' వెబ్ సిరీస్‌తో నటిగా తెలుగు ప్రేక్షకులకు చేరువైన ముద్దుగుమ్మ దేవియాని శర్మ. ఈ అమ్మడు టాలీవుడ్‌లో తన సత్తా చాటడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. వచ్చిన ఏ ఒక్క అవకాశంను చేజార్చుకోకుండా ది బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంది. సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్‌లో స్కిన్ షో చేసేందుకు అవకాశం రాలేదు, అయినా కూడా నటిగా తన ప్రతిభను చూపించింది. పద్దతిగా కనిపించినా అందంగా కనిపించింది. మోడ్రన్ డ్రెస్‌లు వేయకున్నా కూడా చక్కని ఫిజిక్ కారణంగా చీర కట్టులోనూ ఆకట్టుకుంది. మెల్ల మెల్లగా సినిమాలు, సిరీస్‌ల్లో గుర్తింపు దక్కించుకుంటున్న ఈమె సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.ఈమధ్య కాలంలో సోషల్ మీడియా ద్వారా దక్కిన గుర్తింపు కారణంగా హీరోయిన్స్‌గా ఆఫర్లు వస్తున్నాయి. అందుకే రెగ్యులర్‌గా దేవియాని శర్మ తన అందమైన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేస్తూ ఉంటుంది. పలు స్కిన్ షో ఫోటోలతో పాటు, కొన్ని వీడియోలను సైతం ఈమె షేర్ చేస్తూ వస్తుంది. ఇప్పుడు కాకున్నా ఇంకొన్నాళ్లకు అయినా తన అందంను ఇండస్ట్రీ వర్గాల వారు గుర్తిస్తారని ఈమె నమ్ముతున్నట్లుగా ఉంది. అందుకే రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలతో ఇన్‌స్టాగ్రామ్‌లో హీట్ పెంచింది. ఈసారి చూపు తిప్పనివ్వకుండా అందమైన పిక్స్ ను షేర్ చేసింది.ఒక కాలు పూర్తిగా పైకి ఎత్తి తన మార్షల్ ఆర్ట్స్ విద్యను ఈ అమ్మడు ఫోటోల్లో చూపించింది. పెద్దగా స్కిన్ షో చేయకున్నా కూడా ఈ ఫోజ్‌కి అంతా ఫిదా అవుతున్నారు. బాబోయ్ మార్షల్ ఆర్ట్స్ ఎక్స్‌పర్ట్స్ కూడా ఈ స్థాయిలో కాలును అంతగా పైకి లేపలేరు కదా అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ అండ్ స్వీట్ లుక్‌తో ఎప్పటికప్పుడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తున్న ఈ అమ్మడు మరోసారి అందమైన ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా సోషల్ మీడియాలో చర్చనీయాంశం అవుతుంది. నెట్టింట వైరల్ అవుతున్న ఈ అల్టీమేట్ అందాల ఫోజ్‌కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇంత అందంగా ఉన్న దేవియాని శర్మకు దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఫోటోలతో పాటు దేవియాని శర్మ ఇన్‌స్టాగ్రామ్‌లో... పురోగతి కోసం కదలికలను తప్పు పట్టవద్దు. ప్రతీకారం అనేది ఒక కొండ పైకి బండరాయిని వేయడం లాంటిది, అది వెనక్కి తిరిగి మిమ్మల్ని నలిపేయడం జరుగుతుంది. గ్రహాల కక్ష్యలను నేను అంచనా వేయగలను, కానీ మానవ స్వభావం యొక్క గందరగోళం అంచనా వేయలేక పోతున్నాను. కానీ ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉండాలని అనుకుంటున్నాను అంటూ విభిన్నమైన లైన్స్ ను షేర్ చేసింది. అందమైన రూపం ఉన్న దేవియానిలో అందమైన కవయిత్రి కూడా ఉన్నట్లు అనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రతిభతో పాటు, అందం ఉన్న ముద్దుగుమ్మలకు ఆలస్యంగా అయినా ఆఫర్లు దక్కుతాయి. కనుక దేవియాని ఓపికతో వెయిట్ చేయాలని నెటిజన్స్ కొందరు కామెంట్ చేస్తున్నారు.

# స్కూల్ నుంచి పారిపోయి దొరికిపోయా!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజోల్ తన చదువుకునే రోజుల్లో ఫేస్ చేసిన ఓ సాహసాన్ని రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అమ్మమ్మపై ఉండే ప్రేమ కాజోల్ ను ఓ సారి ఇరికించేసిందని ఆమె తెలిపారు. కాజోల్ కు తన అమ్మమ్మ అంటే ఎంతో ఇష్టమట. తాను బోర్డింగ్ స్కూల్ లో చదువుకునేటప్పుడు ఓ సారి తన అమ్మమ్మకు హెల్త్ బాలేదని తెలిసిందట.దీంతో వెంటనే ఎలాగైనా అమ్మమ్మను చూడాలనుకున్నారట కాజోల్. కానీ తన తల్లికి ఫోన్ చేస్తే ఎగ్జామ్స్ ఉన్నాయని ఇంటికి రావొద్దని చెప్పారట. డిసెంబర్ లో సెలవులిస్తారులే అప్పుడు ఇంటికి రావొచ్చన్నారని, కానీ తనకు అమ్మమ్మ ఆరోగ్యం గురించి తెలిశాక అక్కడ అస్సలు ఉండబుద్ధి కాలేదని, అప్పటికే తన ఫ్రెండ్ కూడా ఏదో బాధలో ఉండటంతో ఇద్దరం కలిసి స్కూల్ నుంచి పారిపోయి ముంబై వెళ్లాలని డిసైడైనట్టు చెప్పారు.అలా స్కూల్ నుంచి పారిపోయి బయటకు వచ్చిన తాను అదే టౌన్ లో ఉన్న తన మామయ్యను కలిసి అమ్మ ఫోన్ చేసి ఇంటికి రమ్మని చెప్పింది, బస్టాండ్ కు తీసుకెళ్లమని అడిగానని, తను చెప్పింది నమ్మి ఆయన బస్టాప్ కు తీసుకెళ్లగా అక్కడ ప్లాన్ మొత్తం బెడిసి కొట్టిందని, బస్టాండ్ కు వెళ్లేసరికి స్కూల్ లో వర్క్ చేసే నన్స్, తనను, తన ఫ్రెండ్ ను వెతుక్కుంటూ వచ్చి చెవులు మెలిపెట్టి మరీ మళ్లీ స్కూల్ కు తీసుకెళ్లారని కాజోల్ ఎవరికీ తెలియని విషయాన్ని బయటపెట్టారు.అయితే కాజోల్ చదువుకునే స్కూల్ పంచంగి లో ఉంటే, తన ఇల్లు ముంబైలో ఉంది. పంచంగి నుంచి ముంబై వెళ్లాలంటే ఎంతలేదన్నా ఐదు గంటల టైమ్ పడుతుందట. తన అమ్మమ్మకు బాలేదని తెలియడంతో ఎలాగైనా ఇంటికి వెళ్లిపోవాలనుకున్నానని, అప్పుడు తన వయసు 11 ఏళ్లేనని ఆమె పేర్కొన్నారు. కాగా కాజోల్ నటించిన తాజా సినిమా మా రీసెంట్ గానే రిలీజైంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM